RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 31 ఆదివారం, ఫిబ్రవరి 25, 2024 పేజీలు : 4

## లోక్‌సభ ఎన్నికలలో కలిసి పోటీ చేయనున్న కాంగ్రెస్ - ఆప్

ఢిల్లీ: ఇండియా కూటమిలో కాంగ్రెస్ – ఆప్ పార్టీలు లోక్‌సభ ఎన్నికలలో కలిసి పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నాయి. ఢిల్లీలోని 7 స్థానాలలో ఆప్, మూడు స్థానాలలో కాంగ్రెస్, గుజరాత్‌లో కాంగ్రెస్ 24 సీట్లు, ఆప్ 9 సీట్లు, హర్యానాలో కాంగ్రెస్ 9 స్థానాలలో పోటీ చేస్తుండగా ఆప్ ఒక స్థానంలో పోటీ చేస్తుంది. గోవా, పంజాబ్ వంటి రాష్ట్రాలలో కాంగ్రెస్, ఆప్ ఒంటరిగానే బరిలోకి దిగుతున్నాయి.

### సీఎం రేవంత్ తో గెజిటెడ్ అధికారుల...

# సంఘం భేటీ

హైదరాబాద్: సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు.
టీజీఓ ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, కోశాధికారి మందడి ఉపేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎ.పరమేశ్వర్ రెడ్డి, లేడీ రిప్రసెంటేటివ్ జి. దీపా రెడ్డి, ఈసీ మెంబర్ పంతంగి యాదగిరి తదితరులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు.



### రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

# @15031 మెగావాట్లు



**హైదరాబాద్ ఫిబ్రవరి, 24:** రాష్ట్రంలో క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా విద్యుత్ డిమాండ్ కూడా అంతకు అంత పెరుగుతోంది గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది రాష్ట్రములో జనవరి నెలలో 6.9 శాతం, ఫిబ్రవరి నెలలో 4.6 శాతం అధిక వినియోగం. అలాగే ఫిబ్రవరి 2023 లో గరిష్ట విద్యుత్ డిమాండ్ 14649 మెగావాట్లు ఉండగా ఫిబ్రవరి 2024 లో 15031 మెగావాట్లు (2024 ఫిబ్రవరి 23 వ తేదీ వరకు) గా నమోదయ్యింది. 23.02.2024 న గరిష్ట డిమాండ్ 15031 మెవాట్లు ఈ నెల 23న 14526 మెగావాట్లు విద్యుత్ డిమాండ్ పెరిగింది.
ఈ నెలాఖరు వరకు మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారుల అభిప్రాయ పడుతున్నారు. గత సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలల్లో సరాసరి విద్యుత్ వినియోగం 242.95 మిలియన్ యూనిట్లు ఉండగా అది ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నాటికి 256.74 మిలియన్ యూనిట్ల కు చేరింది. అలాగే దక్షిణ డిస్కంలో, గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది రాష్ట్రము లో జనవరి నెలలో 6.67 శాతం, ఫిబ్రవరి నెలలో 6.24 శాతం అధిక వినియోగం నమోదైంది. ఫిబ్రవరి 2023 నాటికి గరిష్ట విద్యుత్ డిమాండ్ 9043 మెగావాట్లు ఉండగా 2024 ఫిబ్రవరి 23 వ తేదీ వరకు 9253 మెగావాట్లు గా నమోదైంది. గత సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలల్లో సరాసరి విద్యుత్ వినియోగం 158.71 మిలియన్ యూనిట్లు ఉండగా ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నాటికి 169.36 మిలియన్ యూనిట్ల కు చేరింది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో, గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది జనవరి నెలలో 9.47% శాతం, ఫిబ్రవరి నెలలో 12.27% అధిక వినియోగం నమోదు.

### 'ధరణి' పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి...

# అధికారులకు సీఎం ఆదేశం




**హైదరాబాద్ ఫిబ్రవరి, 24 :** ధరణిలో పెండింగ్‌లో ఉన్న ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన విధి విధానాలను రూపొందించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి. మొదటి విడతగా వీటిని వెంటనే పరిష్కరిం చేందుకు ఏమేం మార్గాలున్నాయని సీఎం అధికారులతో చర్చించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే వీటిని పరిష్కరించేందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని, మార్చి మొదటి వారంలోనే అందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. శనివారం సచివాలయంలో ధరణి కమిటీతో సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్, అడ్వకేట్ సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ బీ మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, సీఎం ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీసీఎల్ఏ అధికారి లచ్చిరెడ్డి, ఉన్నతాధికారులు సమావేశంలో ఉన్నారు. 2020లో అమల్లోకి వచ్చిన ఆర్వోఆర్ చట్టంలోనే లోపాలున్నాయని ధరణి కమిటీ సీఎంకు నివేదించింది. అప్పుడు కేవలం మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన భూ సమగ్ర సర్వేతోనే కొత్త చిక్కులు వచ్చాయని చెప్పారు. ఆ రికార్డులనే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకోవడంతో భూముల సమస్యలు, భూముల రికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని అన్నారు. దీంతో లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయని, కనీసం పేర్లలో చిన్న అక్షర దోషాలున్నా సరిదిద్దుకునేందుకు జిల్లా కలెక్టర్ దాకా వెళ్లాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 35 మాడ్యుల్స్ ద్వారా ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకు నేందుకు రెవెన్యూ శాఖ అవకాశం ఇచ్చిందని, కానీ ఏ మాడ్యుల్లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కమిటీ సీఎం దృష్టికి తీసుకెళ్లింది. లక్షలాది దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయని, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండడం రైతులకు భారంగా మారిందని తెలిపారు.

### టిజిపై రెండు రోజుల్లో గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వనున్న కేంద్రం

హైదరాబాద్: టిజిపై నేడో, రేపో నోటిఫికేషన్ విడుదల కానున్నట్టుగా తెలిసింది. ఇప్పటివరకు వాహనాలపై టిఎస్ అని ఉండగా రానున్న రోజుల్లో అది టిజిగా మారనుంది. అయితే కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకే ఈ కోడ్ మారనుంది. ప్రస్తుతం 'టిఎస్' కోడ్‌తో రిజిస్ట్రేషన్ చేస్తుండగా ఇక 'టిజి'గా రిజిస్ట్రేషన్ చేస్తామని ఆర్‌టిఓ అధికారులు పేర్కొంటున్నారు. ఈ మేరకు కేంద్రం రెండు రోజుల్లో గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లుగా తెలిసింది. ఆ వెంటనే రాష్ట్ర రవాణాశాఖ ఉత్తర్వులు జారీ చేస్తుంది. అనంతరం కొత్త కోడ్ టిజితో వాహనాల రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయి.




# 94 సీట్లు టీడీపీకి... 24 సీట్లు జనసేనకి



అమరావతి: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తెలుగుదేశం-జనసేన అభ్యర్థుల ఉమ్మడి తొలి జాబితా విడుదలైంది. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సంయుక్తంగా శనివారంనాడు తొలి జాబితాను ప్రకటించారు. జనసేనకు 24 అసెంబ్లీ, మూడు లోక్ సభ సీట్లను కేటాయించినట్లు చంద్రబాబు తెలిపారు. టీడీపీ తొలి జాబితాలో భాగంగా 94 అసెంబ్లీ సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. తమ పార్టీ తరపున ఐదు సీట్లకు అభ్యర్థులను పవన్ కల్యాణ్ ప్రకటించారు. మిగిలిన స్థానాలకు త్వరలో అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు.

# బంధుప్రీతి, అవినీతిలకు కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ: ప్రధాని మోదీ






**న్యూఢిల్లీ ఫిబ్రవరి, 24 :** కాంగ్రెస్ పార్టీ అంటేనే బంధుప్రీతి, అవినీతిలకు కేరాఫ్ అని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. దేశాభివృద్ధి ఆ పార్టీ అజెండాలోనే లేదని అన్నారు. వీక్షిత్ భారత్, వీక్షిత్ ఛత్తీస్‌గఢ్ కార్యక్రమంలో భాగంగా రాయ్‌పుర్‌లో పర్యటించిన ప్రధాని.. ఈ సందర్భంగా రూ.34,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక చాలా ఏళ్ల కాంగ్రెస్ పాలించింది. ఆ పార్టీ దృష్టి ఎప్పుడూ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంపైనే ఉండేది. దేశ భవిష్యత్తుపై ఆ పార్టీ నాయకులకు పట్టింపు లేదు. కాంగ్రెస్ ఎప్పుడూ రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలు తీసుకుంది. ఇప్పటికీ కాంగ్రెస్ దశ, దిశ మారలేదు. బంధుప్రీతి, అవినీతి, అలకలు, బుజ్జగింపులు ఇవి తప్ప వేరే విషయాలు ఆలోచించదు' అని వ్యాఖ్యానించారు. 'కాంగ్రెస్ నేతలు, వారి కుమారులు, కుమార్తెల రాజకీయ భవిష్యత్తును రూపొందించడంలో బిజీగా ఉన్నారు.
పేద ప్రజల కుమారులు, కుమార్తెల గురించి వారు ఎప్పుడూ ఆలోచించరు. దేశ ప్రజలంతా మోదీ కుటుంబ సభ్యులు. అందుకే దేశ అభివృద్ధి గురించే నేను, మా పార్టీ నేతలు మాట్లాడుతుంటారు. పేదలు, యువత, మహిళా సాధికారతతోనే అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించవచ్చు. ఛత్తీస్‌గఢ్‌లో గత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల పథకాన్ని నిలిపేసింది. మా ప్రభుత్వం ఆ పనుల్ని వేగవంతం చేసింది' అని మోదీ అన్నారు. కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయ్, మంత్రులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఈశ్వరీ బాయి : సిఎం



**హైదరాబాద్ ఫిబ్రవరి, 24 :** అంబేద్కర్ స్ఫూర్తిగా ఆ రోజుల్లోనే రాజకీయాల్లో ఈశ్వరీబాయి తనదైన ముద్ర వేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ, ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో శనివారం జె.ఈశ్వరీబాయి 33వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈశ్వరీబాయి రాజకీయాల్లో రాణిస్తూనే గీతారెడ్డిని డాక్టర్ చదివించారని అన్నారు. ప్రతీ పురుషుడి విజయం వెనకాల ఒక మహిళ ఉన్నట్లు, గీతక్క ప్రతీ విజయంలో డాక్టర్ గారి సహకారం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావడం నేను బాధ్యతగా భావించానన్నారు.

# అమ్మవారి కుంకుమ భరిణె అంత పవిత్రంగా రాష్ట్రాన్ని, ప్రజలను కాపాడుకుంటాం

**హైదరాబాద్ ఫిబ్రవరి, 24 :** మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల కుంకుమ భరిణె అంత పవిత్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను పొత్తిళ్ళలో పెట్టుకుని కాపాడుకుంటామని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరను భక్తులు అనుక్షణం ఆస్వాదించేలా, జాతరను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి మంత్రి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. జాతర ఏర్పాట్లు, నిర్వహణలో అన్ని శాఖలు పరస్పర సహకారంతో, సమన్వయంతో వ్యవహరించి, చిత్తశుద్ధిని కనబరచి ఈ మహా జాతరను దిగ్విజయవంతంగా పూర్తి చేసాయని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు జాతర పనులను ముందు నుండే ప్రణాళికాబద్ధంగా చేపట్టడంతో భక్తులు అమ్మవార్లను ప్రశాంతంగా దర్శించుకొని, మొక్కులు చెల్లించుకొని, సంతృప్తితో తిరుగు ప్రయాణమయ్యారని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం భక్తులకు అడుగడుగునా అన్ని వసతులను కల్పించేందుకు శాయశక్తులా ప్రయత్నం చేసిందని మంత్రి స్పష్టం చేశారు.



## సంపాదకీయం

# ఎం.ఎస్. స్వామినాథన్‌ని 'ఎం.ఎస్.పి'కి కుదించేశారు!

హరిత విప్లవ పితామహుడు డాక్టర్ స్వామినాథన్‌కి మరణానంతర భారతరత్న, ఇంతలోనే మళ్లీ రైతుల ముట్టడి. మళ్లీ కదిలింది హరిత విప్లవ పంజాబు రైతులే. హరిత విప్లవం వల్ల ధాన్యాల దిగుమతులు అవసరంలేని స్థితికి చేరుకున్నట్టే కనిపించినా, పప్పులూ వంటనూనెల దిగుమతులు 2031 దాకా తప్పవని నాబార్డ్ అధ్యయనం చెప్తున్నది. గత మూడేళ్లలో వాటి దిగుమతుల విలువ రూ.4 లక్షల కోట్లు. ఉల్లి వెల్లుల్లి దిగుమతులూ సాగుతున్నాయి! ఇంకా అనేక సమస్యలు పాతవీ కొత్తవీ కూడా పరిష్కారం కాకుండా ఉన్నాయి. భారీస్థాయిలో యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులతో కూడిన హరితవిప్లవం భూసారాన్ని, నీటి వనరులని, పర్యావరణాన్ని దెబ్బతీసిందన్న విమర్శలు తెల్సినవే. అంతేనా? అనేకానేక ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, సమస్యల్నీ వైరుధ్యాల్నీ సృష్టించింది హరిత విప్లవం: గ్రామీణ నిరుద్యోగం, పట్టణాలకి వలసల పెరుగుదల సంక్షోభ స్థాయిలో ఉన్నాయి. పట్టణ నిరుద్యోగం తీవ్రమైంది. ఆ క్రమంలోనే యూపీఏ కాలంలో కోట్లాదిమందికి ఏటా కనీసం వందరోజుల ఉపాధిని విధిగా ప్రభుత్వమే కల్పించే ఉద్దేశంతో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం రూపొందింది. దాని రద్దుని మోదీ తొలిదశలో ఆలోచించినా, దశాబ్దాల యూపీఏ వైఫల్యాన్ని ఎత్తి చూపటానికైనా ఆ పథకాన్ని అట్టిపెడతాం అన్నట్టుగా కొనసాగిస్తున్నారు. పదేళ్ల 'సబ్ కా వికాస్' పాలన తర్వాత, ఉచితంగా 80 కోట్ల మందికి నెలకి తలకు 5కిలోల తిండిగింజలని మరో 5 ఏళ్ల పాటు ఇస్తాం అని ప్రధాన మంత్రి ప్రకటించారు. 2020లో కోవిడ్ వల్ల ప్రారంభించిన ఉచిత ఆహార ధాన్యాల పథకాన్ని, 2013 నాటి కాంగ్రెస్ వారి ఆహార భద్రతా చట్టంతో జోడించి మోదీ కొనసాగిస్తున్నారు. ఉచితాలు సముచితం కాదంటూనే మోదీ ఛత్తీస్‌గఢ్ ఎన్నికల మధ్య ఈ ప్రకటన చేశారు. ఇందిరమ్మ గరీబీ హటావో నినాదం ఇచ్చిన 50ఏళ్లకు ఇంకా 'గరీబ్ కళ్యాణ్ అన్నయోజన' పేరిట పథకం కొనసాగింపు ఆయా ప్రభుత్వాల నిర్వాకానికీ దేశ దుర్గతికీ సాక్ష్యంగా ఉన్నది. 80 కోట్ల మందికి ఐదేళ్లు ఉచితంగా తిండి గింజలను ఇవ్వగల సామర్థ్యాన్ని ఇచ్చిన హరిత విప్లవమే కోట్లాది పేదల్ని సృష్టించటం మన వ్యవస్థ విధాన వైఫల్యాల్నీ వైరుధ్యాల్నీ ఎత్తిచూపుతున్నది. దేశదుర్గతిని, వ్యవసాయరంగ సంక్షోభాన్ని బట్టబయలు చేసే యథార్థ దృశ్యమిది. బీటెక్ పాసైన లక్షలాదిమంది యువత అమెజాన్‌లో, ఊబర్‌లో, ఓలాలో రోజు కూలీలుగా కుములుతున్నారు. అలాంటివారు ప్రభుత్వ రంగంలో నాలుగో తరగతి ఉద్యోగాలకై ఏళ్ల తరబడి కోచింగులు తీసుకుంటున్నారు. విద్యా ఉపాధి రంగాల్లోని సంక్షోభాన్ని ఏకకాలంలో ఎత్తిచూపుతున్న సన్నివేశం ఇది. మిగులు ధాన్యాన్ని మార్కెట్‌కై ఉత్పత్తి చేస్తున్న వేలమంది 'అన్నదాతలు' అందులో అత్యధిక భాగం భూస్వాములూ, ధనిక రైతులూ రోడ్డెక్కిన తరుణంలో నిర్బంధమే విధానంగా ఉన్న రామరాజ్యం మనది. కనీస మద్దతు ధర, రుణమాఫీ, ఉచిత విద్యుత్తు వంటి డిమాండ్లూ, ఆ డిమాండ్లకు పర్యాయపదమన్నట్టుగా పదేపదే ప్రస్తావించబడుతున్న స్వామినాథన్ రిపోర్టు మరోసారి విస్తృతంగా చర్చలోకి వచ్చాయి. అయితే పెద్దలంతా చూడదలచని వాస్తవం ఒకటుంది. స్వామినాథన్ 2006లోనే లేవనెత్తిన ఒక మౌలిక సమస్యని అందరూ విస్మరిస్తున్నారు. 'భూసంస్కరణలు ఇంకా ముగియని ఎజెండాగా ఉన్నాయి' అని ఆ నివేదిక నొక్కిచెప్పింది. భూసంస్కరణల ప్రకారం మిగులు భూముల్నీ, బంజరు భూముల్నీ భూమిలేని పేద రైతాంగానికి పంచాలని నివేదికలో ఉందని అంతా మర్చిపోయారు. గ్రామీణ కుటుంబాల్లో 10 శాతంగా ఉన్న సంపన్నుల చేతిలో 54శాతం సాగుభూమి ఉన్నదనీ, క్రిందనున్న సగం గ్రామీణ జనాభా వద్ద కేవలం 3.8శాతం భూమి ఉన్నదనీ, ఏళ్ల తరబడి సాగుచేస్తున్న భూమికి తామే యజమానులు కావాలని గ్రామీణపేదలు కోరుతున్నారనీ స్వామినాథన్ నివేదిక చెప్పింది. కలప కాకపోయినా మిగతా అడవి ఉత్పత్తులైనా తమకు చెందాలనీ, పచ్చిక మైదానాల్లో పశువుల మేత హక్కులు గ్యారంటీ చేయబడాలనీ ఆదివాసులు, పశుపోషకులు, ఇతర గ్రామీణ పేదలూ కోరుతున్న వాటిని వారికి దక్కేలా చూడాలనీ నివేదికలో పేర్కొన్నారనీ అంతా మర్చిపోయారు! ఈ అసమానతలు కొనసాగుతున్నాయని ఇటీవలి వ్యవసాయ గణాంకాలూ సూచిస్తున్నాయి. సుమారు 48 కోట్ల ఎకరాల పంట భూమిలో వర్షాధార సాగుభూమి 60శాతం దాకా ఉందనీ, వ్యవసాయోత్పత్తుల్లో 45శాతం అలాంటి భూమి నుంచేననీ అందులో పేర్కొన్నారు. పంట కాలువల్లేని వెనుకబడిన ప్రాంతాల్లో చాలినంత సాగునీరు దక్కని గ్రామీణ పేదలే ఈ శ్రేణుల్లో ఉండి ఆహారోత్పత్తికి దోహదం చేస్తున్నారు. ఉచిత ఆహార పథకం పొందే 80కోట్ల మందిలో అత్యధికులు ఈ వర్గాలూ, గ్రామాల్లో బతకలేక పట్టణాలకు వచ్చిన పట్టణపేదలే.

ఈ పేదల సమస్యల్ని పరిష్కరించక పోవటం వల్ల గిట్టుబాటు కాని వ్యవసాయాలు చేయలేక, ఆ భూముల్ని తెగనమ్ముకుని వ్యవసాయ రంగం నుంచే ఏటా లక్షలాదిగా వైదొలగుతున్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములని, అడవులని వ్యవసాయేతర రంగాల్లోని వారూ, పెట్టుబడిదారులూ, కార్పొరేట్లూ, ఫార్మ్ హౌసుల దొరలూ చౌకగా కాజేస్తున్నారు.

# వైభవంగా శ్రీ పెద్దమ్మ తల్లి 3వ వార్షికోత్సవం

## కన్నుల పండుగ అమ్మ వారి కళ్యాణం



**శామీర్ పేట, (గరుడ వార్త) :** శ్రీ పెద్దమ్మ తల్లి 3వ వార్షికోత్సవం వైభవంగా కన్నుల పండుగ కొనసాగింది. శామీర్ పేట మండలం తుర్కపల్లి గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి 3వ వార్షికోత్సవం భక్తుల కోలాహలం మధ్య శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య హెూమం నిర్వహించారు. అనంతరం పెద్దమ్మతల్లి కళ్యాణం కన్నుల పండువగ జరిగింది. కళ్యాణం అనంతరం భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం డప్పుల దరువు పోతరాజుల నృత్యాల మధ్య అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి సమర్పించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన తూముకుంట చైర్మన్, వైస్ చైర్పర్సన్



**శామీర్ పేట, (గరుడ వార్త):** తూముకుంట మున్సిపల్ నూతన కమిషనర్ ను చైర్మన్, వైస్ చైర్ పర్సన్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. శామీర్ పేట మండలం తూముకుంట మున్సిపల్ కు నూతనంగా విచ్చేసిన కమిషనర్ వెంకట గోపాలను చైర్మన్ రాజేశ్వరరావు, వైస్ చైర్ వెర్షన్ వాని వీరారెడ్డిల తో పాటు కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# వన దేవతలను దర్శించుకున్న స్పీకర్.. ఎత్తు బెల్లం సమర్పణ



తెలంగాణలో అతిపెద్ద జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క సారక్క దేవతలను శనివారం సాయంత్రం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దర్శించుకున్నారు. తన కూతురు అనన్య చేతన్ తో కలిసి ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడారం సమ్మక్క సారక్కల దీవెనలతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఆయన కూతురు అనన్య చేతన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కన్నుల పండుగగా శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



**శామీర్ పేట, (గరుడ వార్త) :** అంగరంగ వైభవంగా శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం జరిగింది. శామీర్ పేట మండలం బొమ్మరాసిపేట గ్రామ పరిధిలోని శ్రీ కట్ట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణ మధ్య భక్తుల కోలాహలతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట జరిగింది. ఉదయం గణపతి హెూమం, చండీ హెూమం, రుద్ర హెూమం, స్థాపిత దేవత ఆహ్వానం, యంత్ర ప్రతిష్ట, మూర్తి ప్రతిష్ట, దుర్కబలి, అభిషేకం, అర్చన, పూర్ణాహుతి, మంత్రపుష్పం, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ చేశారు. అనంతరం అన్నదానం చేపట్టగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మేడారం మహాజాతర...


# సరికొత్త రికార్డ్

**మేడారం ఫిబ్రవరి, 24 :** తెలంగాణలో మేడారం మహాజాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివాసి ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహిస్తున్న పూజారులు. గద్దెల వద్ద పూజలు నిర్వహించిన అనంతరం వన ప్రవేశం చేశారు. చిలుకలగుట్టకు సమ్మక్క, కన్నేపల్లికి సారలమ్మ?ను సాగనంపనున్నారు. దీంతో వనప్రవేశంకు మూడంచెల రోప్ పార్టీతో పోలీసులు భద్రతా ఏర్పాటు చేశారు.

పోలీసుల అధికారులు. డోలి వాయిద్యాలు, ఆదివాసి ఆచార సాంప్రదాయాలతో వన ప్రవేశం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. దీంతో మేడారం జాతర చరిత్రలో సరికొత్త రికార్డ్ నెలకొంది. జాతరకు ముందు నెల రోజుల వ్యవధిలో 55 లక్షల మంది దర్శించుకున్నట్లు తెలిపారు అధికారులు.నాలుగు రోజుల జాతరలో 1కోటి 30 లక్షల మంది భక్తులు సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారని అధికారికంగా ప్రకటించింది ప్రభుత్వం. శని, ఆదివారాలు కలిపి మరో 10 లక్షల మంది దర్శించుకుంటారని భావిస్తోంది అధికార యంత్రాంగం. జాతర సక్సెస్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు జిల్లా మంత్రి సీతక్క. నాలుగు రోజుల జాతరలో సమ్మక్క సారక్క దేవతలకు పలువురు ప్రముఖులు మొక్కులు తీర్చుకున్నారు.



# మానసిక యుద్ధం, ముందస్తు విజయాలు




ఎన్నికల వేళ జనం మనసులో ఏమున్నదో తెలియదంటారు కానీ, మరీ అంత తెలియకుండా పోదు. రాజకీయ నాయకులలాగా ఓటర్లు తమ మనోభావాలు దాచిపెట్టుకుని నటించలేరు. గొట్టాలు పెట్టి, ఓటెవరికో చెప్పమంటే చెప్పరు కానీ, ముఖకవళికలు చదవగలిగేవారు అంతరంగాలను గ్రహించగలరు. కాకపోతే, ఎటువైపు మొగ్గు ఎంతెంత అన్న పరిమాణాల అంచనాలోనే సర్వేవీరులు సఫలమో విఫలమో అవుతుంటారు. పాత్రికేయులు, పరిశీలకులు పసిగట్టగలిగే నాడి, జనంతోనే ఉండే నాయకులకు అందదా? అందుతుంది, కానీ, అంగీకరించరు. తన రేటింగ్ తగ్గిందని సిటింగ్ ఎంపీలకు, ఎమ్మెల్యేలకు తెలుస్తుంది, కానీ ఒప్పుకోబుద్ధి వేయదు. ఎదురులేదని చెవుల్లో హోరెత్తే భజనల్లో హితవాక్యాలు వినిపించవు. క్షేత్రస్థాయి ప్రజాప్రతినిధులకే అట్లా ఉంటే, రాష్ట్ర నేతలకు ఎట్లా ఉంటుంది? కోటలాగా కమ్ముకున్న కోటరీ, జయజయధ్వానాలను తప్ప అపశబ్దాలను దగ్గరికి కూడా రానివ్వదు కనుక, చాపకింద నీరు అసలే తెలియదు. కేసీఆర్ విషయంలో అలానే జరిగింది. జనంలో వ్యతిరేకత అంత గగ్గోలుగా ఉంటే కూడా, ఆయనకు వినపడలేదు. లేదా, వినిపించుకోలేదు. ఇప్పుడు జగన్ సంగతీ అంతే. కాళ్ల కింద నేల జారిపోతున్నా, వాస్తవం తలకెక్కడం లేదు. ఓటమి పర్యవసానాలంటే భయం లేకపోలేదు, కానీ, తన సొంత బటన్ సంక్షేమం మీద అపారమైన నమ్మకం. కండబలం మీద మంద బలం మీద విశేషమైన గౌరవం. తన గెలుపునకు భరోసా లేదన్న ధీమాతో ఊహలలో తేలిపోతున్నారు. తప్పుల మీద తప్పులు చేసి, అధికారాంతం కోసం ఆవురావురుమంటున్నారు. మరోపక్క, అపజయభయంతో పత్రికల మీద, పాత్రికేయుల మీద దాడులకు తెగబడుతున్నారు. ఉత్తరాది తరహాలో మూకలను ఉసిగొల్పుతున్నారు. సర్వశక్తిమంతులమని భ్రమపడే ఇటువంటి నాయకుల వల్ల అనేక సమస్యలున్నా, జనానికి ఒక సదుపాయం కూడా ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల మనసులో మాట తమ చెవి సోకకుండా, తగిన జాగ్రత్తలు తీసుకుంటారు కాబట్టి, చాపకిందనీరులా ప్రజలు తమ అభీష్టాన్ని నెరవేర్చుకోవచ్చు. ఏదైనా పక్షానికి గెలుస్తామన్న ధీమా, అన్నీ సవ్యంగా ఉన్నప్పుడు సానుకూలంగా పనిచేస్తుంది కూడా. యుద్ధం అన్ని వేళలా, భౌతికంగానే ఉండదు. ప్రత్యక్ష యుద్ధానికి ముందు పరోక్ష యుద్ధం ఉంటుంది, మరో పక్క మానసిక యుద్ధం ఉంటుంది. ఉత్సాహం మీద ఉన్న పక్షానికి, విజయం ఖాయమనే నమ్మకం అదనపు బలాన్ని ఇస్తుంది. ఇతర అంశాలు అనుకూలంగా ఉంటే, ఈ అదనపు బలం విజయానికి చేరువ చేస్తుంది. ఏ పక్షమూ కూడా తను ఓడిపోతానని అనుకోదు. తనకు తాను విజయోత్సాహాన్ని, ప్రత్యర్థులకు అపజయ భావాన్ని కలిగించడమే మానసిక యుద్ధం లక్ష్యం. జాతీయస్థాయిలో చూస్తే, తాను గెలవడం నూటికి నూరుపాళ్లు, నిస్సందేహమైన పరిణామం అన్నట్టు భారతీయ జనతాపార్టీ ధీమాగా ఉంది. సొంతంగా 370 అందుకుంటామా లేదా, మిత్రులతో కలసి 400 దాటతామా లేదా అన్నదే తప్ప, మరో చింత తనకు లేదని ఆ పార్టీ చెబుతోంది. ఇక, తిరుగులేని అధికారంలో ఉన్న పార్టీ కాబట్టి, జాతీయ మీడియా అంతా అదే చాటింపు వేస్తోంది. ఇది మొత్తంగా ఎన్నికల వాతావరణాన్ని ముందే ఫలితం నిర్ణయమైపోయిన క్రీడ లాగా మార్చేసింది. బీజేపీ కూటమి 400 దాటడం అసాధ్యం అంటారు ప్రతిపక్ష ఇండియా కూటమి నాయకుడు మల్లికార్జున ఖర్గే. ఆయన మాటల్లో కూడా "మీదే గెలుపు ఒప్పుకుంటున్నాము కానీ, అన్ని సీట్లు మాత్రం రావు" అన్న ధోరణే వినిపించింది. నాలుగువందలు మాకు వస్తాయో రావో కానీ, మీరు మాత్రం 40 కంటె ఎక్కువ తెచ్చుకోవాలని కోరుకుంటున్నా.. అని నరేంద్రమోదీ కాంగ్రెస్‌ను ఉద్దేశించి చెణికారు. ఇప్పుడు 40కీ 400కీ నడుమ యుద్ధమన్నమాట. తాను చేస్తున్న తప్పు అర్థమై ఖర్గే తాజాగా, బీజేపీకి 100 సీట్లు కూడా రావని అన్నారు కానీ, అది బక్క కోపంతో అన్న మాటల్లాగే వినిపించాయి. ఘనవిజయం సాధిస్తున్నా అని మోదీ పరివారం అనుకుంటున్నట్టుగానే, ఓడిపోతున్నాం అని ప్రతిపక్ష శిబిరమూ అనుకుంటోంది. ఇప్పుడు కాదు, వేం 2029లో చూసుకుంటాం అని కేజ్రీవాల్ అంటున్నారు. ఇంకో వైపున ఒకనాటి కాంగ్రెస్ అగ్రనేతల వారసులు బీజేపీలోకి దూకేస్తున్నారు. కశ్మీర్ నాయకులు అర్ధరాత్రులు అధికార భవనాల్లో తచ్చాడుతున్నారని గులాం నబీ ఆజాద్ అంటున్నారు కానీ, దేశవ్యాప్తంగా వీరాధివీర ప్రతిపక్ష నేతలు అదే పని చేస్తున్నారు. సాధారణ ఎన్నికల మానసిక యుద్ధరంగం ఒకవైపే మొగ్గి ఉంది నిజమే కానీ, మరి ఓటర్లు కూడా నిజంగా అటే ఉన్నారా? ఒక వార్తాసంస్థ జరిపిన సర్వేలో తెలంగాణలో 34 శాతం మంది ప్రధానిగా మోదీని ఇష్టపడుతుంటే, 23 శాతం మాత్రమే రాహుల్ గాంధీని కోరుకుంటున్నారట. మరి, తెలంగాణలో బీజేపీ కాంగ్రెస్ కంటె ఎక్కువ ఎంపీ సీట్లు గెలవబోతోందా? యాభైశాతం దాకా మోదీ ప్రభుత్వం పనితీరు సంతృప్తికరంగా ఉన్నట్టు చెప్పారు, మరి వాళ్లంతా బీజేపీకి ఓట్లు వేస్తారా? ఈ దేశంలో ఓటింగ్ సరళి ఇంకా ప్రాంతీయ ఆలోచన ద్వారానే వ్యక్తమవుతోంది. ఎవరూ నేరుగా ప్రధానిని ఎన్నుకోరు. ఉత్తరాదిలో అనేక రాష్ట్రాలలో బీజేపీ ప్రాబల్యం కారణంగానే జాతీయస్థాయిలో ఆ పార్టీకి ఆధిక్యం లభిస్తోంది తప్ప, జాతీయ ప్రాధాన్యాల ఎంపికనుంచి కాదు. అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్లు కావాలని బీజేపీ కోరుకునేది అందుకే, ప్రాంతీయ, జాతీయ అద్వైతం సాధించవచ్చునని. రాష్ట్ర స్థానికతలను అధిగమించే బాధ్యతను రామాలయ ప్రచారం తీసుకోగలదని ఆ పార్టీ ఆశిస్తోంది. బహుశా, అందులో అది కొంతవరకు విజయం సాధించేటట్టే ఉంది. తమకిక ఓటమే ఖాయమని అనుకునేటట్టయితే, ప్రతిపక్ష కూటమికి పోరాడే చేవనే ఉండబోదు. ఎంతో కొంత ప్రతిఘటన ఇవ్వాలని, కనీసం అనుకున్న సంఖ్య అందకుండా చూడాలని ప్రతిపక్ష శ్రేయోభిలాషులు సమాధానపడవచ్చును కానీ, ప్రతిపక్షాలు మాత్రం గెలవగలమనే అనుకోవాలి. ఏ ధైర్యంతో రెండు రాష్ట్రాల రైతులు ఢిల్లీలో బైఠాయించి, తమ గొంతు వినిపిస్తున్నారు? కేంద్రం వివక్ష మీద ఢిల్లీ పౌరులతో ఉద్యమిస్తానని కేజ్రీవాల్ ఎందుకు ఆలోచన చేస్తున్నారు? అన్ని చోట్లా వీగిపోయిన కాంగ్రెస్ పొత్తు ఉత్తరప్రదేశ్‌లో ఎందుకు సఫలమయింది? అన్ని చీలికలు, ఫిరాయింపులు జరిగి, అనేక ఉద్రిక్తతలను అనుభవించి, చివరకు మరాఠా రిజర్వేషన్లను సాధించి కూడా మహారాష్ట్ర సమాజం ఎందుకు అంత గుంభనంగా ఉన్నది? మరీ దేశం అంత ఎడారిగా మారలేదు! దేవుణ్ణి మెచ్చినంతమాత్రాన, ప్రజలు రాజునీ మెచ్చాలని ఏమీలేదు! తలచుకుంటే జనం తమ విచక్షణతో అందరినీ ఆశ్చర్యపరచవచ్చు! జనహృదయంలో ఏకపక్షంగా ఘనవిజయాలు అందించే ఆలోచనలేవీ ఉన్నట్టు కనిపించకపోవడం వల్లనే ఢిల్లీ వ్యూహకర్తలు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కేసీఆర్ లాగా, జగన్ లాగా ముంచుకు వస్తున్న ముప్పును చూడకుండా కళ్లు మూసుకోవడం లేదు. ఓట్ల కుంభవృష్టి కురుస్తుందని పైకి చెబుతూనే, ఒక్క చినుకూ వృథాపోకుండా పట్టుకోవాలని చూస్తున్నారు. అంకెలలో ఎవరు అధికులో వారికే అధికారం వస్తుంది నిజమే కానీ, ఈ సారి అనేక పవనాలు, అనేక వెల్లువలు భారతీయ సమాజంలో ప్రసరిస్తున్నాయేమో, ప్రవహిస్తున్నాయేమో అనిపిస్తుంది. తమను అతిగా ప్రభావితం చేసి, అభిమతాలను దారి మళ్లించాలనుకునే ధోరణులకు పగ్గం వేసే లక్షణం ఏదో మన రాజకీయ ఎంపికలకు ఉండవచ్చునన్న ఆశ కలుగుతుంది.

## మిర్చి తోటల్లో కూలీలతో హల్ చల్ చేసిన ముగ్గురు మంత్రులు.. బాగోగులపై ఆరా!



హైదరాబాద్: నిత్యం సభలు, సమావేశాలు, సమీక్షలతోపాటు సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలతో వారు నిత్యం ఎంతో బిజీగా ఉంటారు. బిజీగా ఉన్నా.. సమయం దొరికితే చాలు ప్రజలతో మమేకం అవుతారు. ఒకరు ధోవతి, మరొకరు తలపాగా, ఇంకొకరు సూటు బూటుతో కలిసిన ముగ్గురు మంత్రులు ఒకటయ్యారు. ఏకంగా ముగ్గురు మంత్రులు కలిసి మిర్చి తోటల్లో కూలీలతో హల్ చల్ చేశారు. వారెవరో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!

సూర్యాపేట జిల్లా మేళ్ళచెరువు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. అనంతరం చింతలపాలెం మండలం కృష్ణాపురం మీదుగా మంత్రుల కాన్వాయ్ వస్తోంది. పక్కనే ఉన్న మిర్చి తోటల్లో కూలీలు పని చేస్తున్నారు. మండుటెండల్లో పనిచేస్తున్న కూలీలపై మంత్రుల కన్ను పడింది. వెంటనే కాన్వాయ్‌ని ఆపించిన మంత్రులు.. కూలీల వద్దకు వెళ్లారు. మిర్చి తోటల్లో తిరుగుతూ మిర్చి పంటలను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ముగ్గురు మంత్రులు. అనంతరం మిర్చి తోటల్లో పనిచేస్తున్న కూలీలతో ముగ్గురు మంత్రులు పొలం గట్టుపై కూర్చుని ముచ్చటించారు. రోజువారీ కూలీ ఎంత వస్తుంది..? ఇక్కడ కూర్చున్న మంత్రులు తెలుసా అంటూ కూలీలను ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయంటూ అడిగి తెలుసుకున్నారు మంత్రులు. జనం కష్టసుఖాల్లో కాంగ్రెస్ సర్కార్ తోడుంటుందని భరోసా ఇచ్చారు ముగ్గురు మంత్రులు. కాంగ్రెస్ సర్కార్ అందిస్తున్న గ్యారెంటీల గురించి వారికి వివరించారు. ఈ క్రమంలోనే ఇకపై ఒకటో తేదీ నుంచి మీరు ఇంటికి కరెంటు బిల్లు కట్టవద్దని మంత్రులు సూచించారు. ఆరు గ్యారెంటిలను అన్నింటినీ అమలు చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. ఊహించని పరిణామంతో షాక్ అయ్యిన రైతులు కూలీలు.. మంత్రులు సరదాగా ముచ్చటించడంతో కూలీలు సంతోషం వ్యక్తం చేశారు.

## కేసీఆర్ పేరుతో నిలువెత్తు బంగారాన్ని సమర్పించిన ఎమ్మెల్సీ కవిత





హైదరాబాద్ : మేడారంలో సమ్మక్క- సారలమ్మ జాతర కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేరుతో శనివారం నాడు నిలువెత్తు బంగారాన్ని ఎమ్మెల్సీ కవిత సమర్పించారు. ఆన్‌లైన్‌లో టీ యాప్ ఫోలియో అనే యాప్ ద్వారా కవిత బంగారాన్ని సమర్పించారు. తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి చారిత్రక ప్రతీకలుగా, ఇలవేల్పులుగా సబ్బండ వర్గాల చేత పూజలందుకుంటున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపిన సంగతి తెలిసిందే. రెండేండ్లకోసారి జరిగే మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద అడవిబిడ్డల జాతరగా తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొనసాగిన ఆత్మగౌరవ పోరాటంలోనూ సమ్మక్క సారలమ్మ అందించిన స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ పేర్కొన్నారు. ఒకనాడు కల్లోలిత ప్రాంతంగా నాటి సమైక్య పాలకుల ఏలుబడిలో అలజడులకు గురైన గోదావరి లోయ పరివాహక ప్రాంతం నేడు సాగునీటి జీవజలంతో సస్యశ్యామలమై ప్రజల జీవితాల్లో సాంత్వన నింపిందని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి దేశవ్యాప్తంగా తల్లుల దర్శనార్థం కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా చూడాలని వనదేవతలను ప్రార్థించారు.

## పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగులకు ఉపాధి



**పరిగి** : పరిగిలో నిరుద్యోగ యువత ఉపాధి కల్పించే పరిశ్రమలు స్థాపిస్తామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పరిగిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు భూములను అన్వేషిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. పరిగికి రైల్వేలైను తీసుకురానున్నట్లు తెలిపారు. నేవీ రాడార్ స్టేషన్‌తో పరిగి చరిత్రలో నిలువనుందన్నారు. 2900 ఎకరాల్లో రూ.2500 కోట్లతో త్వరలోనే పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. స్కూల్, ఆస్పత్రుల నిర్మాణం జరుగుతుందని, స్థానికులకు 15 శాతం రిజర్వేషన్లు ఉంటాయని తెలిపారు. పాలమూరు ఎత్తిపోతల ద్వారా కేపీ లక్ష్మీదేవిపల్లి దగ్గర 20టీఎంసీల రిజర్వాయర్ నిర్మించి పరిగికి సాగునీరు తెస్తానని తెలిపారు. పరిగికి రైల్వేలైను నిర్మాణానికి రూ.3100కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్, వైఎస్ ఎంపీపీ కావలి సత్యనారాయణ, తహసీల్దార్ ఆనంద్‌రావు, ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇ.కృష్ణ, డీసీసీ కార్యదర్శులు ఎన్.రామకృష్ణ, జింకల యాదయ్య పాల్గొన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక రైతు వేదికలో బుధవారం 31 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు రూ.31లక్షల 3596 పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కుతో పాటు తులం బంగారం అందించనున్నట్లు తెలిపారు. గృహజ్యోతి పథకంలో భాగంగా వచ్చేనెల నుంచి 200 యూనిట్లు విద్యుత్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు. గ్యాస్ సిలిండర్ పథకంతో పాటు విడతల వారీగా అన్ని హామీలు అమలవుతాయన్నారు.

## దక్షిణానికి గ్రీన్‌సిగ్నల్ దక్షిణానికి 5వేల ఎకరాలు.....!




చౌటుప్పల్, ఫిబ్రవరి 22: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీజనల్ రింగ్‌రోడ్డు దక్షిణభా గం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిం ది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి రీజన ల్ రింగ్ రోడ్డు నిర్మాణంపై చర్చించారు. ఉత్తరభాగంలో ఉన్న పెండింగ్ సమస్యలతోపాటు దక్షిణ భాగానికి సంబంధించిన అనుమతులపై కూడా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీజనల్ రింగ్‌రోడ్డు దక్షిణభా గం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిం ది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి రీజన ల్ రింగ్ రోడ్డు నిర్మాణంపై చర్చించారు. ఉత్తరభాగంలో ఉన్న పెండింగ్ సమస్యలతోపాటు దక్షిణ భాగానికి సంబంధించిన అనుమతులపై కూడా చర్చించారు. దీంతో గత ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నెలకొన్న ప్రతిస్తంభన కు తెరపడింది. దీంతో దక్షిణ భాగం రోడ్డు నిర్మాణం పట్టాలెక్కనుంది. హైదరాబాద్ చుట్టూ 60 కిలోమీటర్ల అవతల రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించనున్నారు. ఈ రీజినల్ రింగ్ రోడ్డును రెండు భాగాలుగా విభజించారు. సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు 160 కిలోమీటర్ల ఉత్తర భాగంగా, సంగారెడ్డి నుంచి కంది, చేవెళ్ల, షాద్‌నగర్, ఆమనగ ల్, మర్రిగూడెం, సంస్థాన్‌నారాయణపురం మీదుగా చౌటుప్పల్ వరకు 182 కి.మీల దక్షిణ భాగంగా విభజించారు.

# సత్యపాల్ మాలిక్ నివాసంలో సిబిఐ సోదాలు



శ్రీనగర్ : కిరు జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఇంటిపై సీబీఐ దాడులు జరిపింది. దాదాపు 100 మంది అధికారులు మాలిక్ ఇల్లు, అనేక నగరాల్లోని 29 ఇతర ప్రదేశాల్లో సోదాలు చేపట్టారు. రూ. 2,200 కోట్ల విలువైన ప్రాజెక్టు సివిల్ వర్క్స్ కేటాయింపులో అవినీతి జరిగిందని సీబీఐ పేర్కొన్నది. మాలిక్ 2018, ఆగస్టు 23 నుంచి 2019, అక్టోబర్ 30 మధ్య జమ్మూ కాశ్మీర్ గవర్నర్‌గా పనిచేశారు. మాలిక్, గవర్నర్‌గా ఉన్నప్పుడే, ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఒకటి సహా రెండు ఫైళ్లను క్లియర్ చేయటానికి రూ. 300 కోట్లు లంచం ఇచ్చారని సీబీఐ ఆరోపిస్తున్నది. ఈ కేసుకు సంబంధించి చినాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్ట్స్ (పి) లిమిటెడ్ మాజీ ఛైర్మెన్ నవీన్ కుమార్ చౌదరి, ఇతర మాజీ అధికారులు ఎం.ఎస్.బాబు, ఎం.కె.మిట్టల్, అరుణ్ కుమార్ మిశ్రా, పటేల్ ఇంజినీరింగ్ లిమిటెడ్‌లపై దర్యాప్తు సంస్థ ఇప్పటికే కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి జనవరిలో ఐదుగురి ఇండ్లలో కూడా ఏజెన్సీ సోదాలు నిర్వహించింది. కేంద్రంలోని మోడీ సర్కారుపై మాలిక్ తరచూ విమర్శలు చేస్తూ ఉంటారు.

## హర్యానా ప్రభుత్వంపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం



లహర్యానాలో మనోహర్ లాల్ ఖట్టర్ నేతృత్వంలోని బిజెపి-జననాయక్ జనతా పార్టీ (జెజెపి) ప్రభుత్వంపై ప్రతిపక్ష కాంగ్రెస్ గురువారం నాడు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. పంజాబ్ – హర్యానా సరిహద్దుల్లో రైతుల ఆందోళన, వారిపై పోలీసుల దమనకాండ సహా పలు ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని కాంగ్రెస్ సభ్యులు నిలదీశారు. కనీస మద్దతు ధర కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న యువ రైతును బిజెపి ప్రభుత్వం కాల్చి చంపిందని కాంగ్రెస్ సభ్యులు షంషేర్ సింగ్ గోగి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ సరిహద్దులో పరిస్థితి చాలా దారుణంగా ఉందని ప్రతిపక్ష నేత భూపిందర్ సింగ్ హుడా ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు నాలుగు గంటల పాటు చర్చ సాగింది. అయితే ప్రభుత్వం ఇచ్చిన సమాధానంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ చర్చ అనంతరం ప్రతిపక్ష సభ్యులు సభను బహిష్కరించి వెళ్లిపోయారు. అనంతరం మూజువాణీ ఓటుతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు స్పీకర్ జియాన్ చంద్ గుప్తా ప్రకటించారు. 90 అసెంబ్లీ స్థానాలు కలిగిన హర్యానాలో బిజెపికి 41 మంది ఎమ్మెల్యేలు ఉండగా, జెజెపికి 10 మంది ఉన్నారు. ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులలో ఆరుగురు, లోఖిత్ పార్టీ ఎమ్మెల్యే గోపాల్ కందా కూడా బిజెపికి మద్దతిస్తున్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌కు 30 మంది, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డి)కి ఒకరు ఉన్నారు. మూడేళ్ల క్రితం కూడా బిజెపి -జెజెపిపై అవిశ్వాస తీర్మానాన్ని తీసుకువచ్చింది. అయితే అది వీగిపోయింది.

## అమెరికా చర్యపై అంతర్జాతీయ సమాజం ఆగ్రహం....!





**వాషింగ్టన్ :** తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అల్జీరియా ప్రవేశపెట్టిన ముసాయిదా తీర్మానాన్ని మండలిలోని మెజార్టీ దేశాలు బలపరచగా, అమెరికా తన వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకోవడంపై అంతర్జాతీయ సమాజం తీవ్ర నిరాశ, అసంతృప్తిని వ్యక్తం చేసింది. గాజాపై ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధం ప్రకటించినప్పటి నుంచి కాల్పుల విరమణ తీర్మానాన్ని అమెరికా ఇలా అడ్డుకోవడం ఇది మూడవసారి. అగ్ర రాజ్యం తీసుకున్న ఈ వైఖరి వల్ల గాజాలో పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ అన్నారు. క్యూబా అధ్యక్షుడు మిగ్వెల్ డియాజ్ కానెల్ మాట్లాడుతూ, ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతలో అమెరికా కూడా భాగం ఉందన్నారు. అమెరికా చర్యను ఫ్రాన్స్, నార్వే, రష్యా, కతార్, సౌదీ అరేబియా, ఈజిప్టు, సిరియా, జోర్డాన్, తదితర దేశాలు కూడా తీవ్రంగా విమర్శించాయి. బందీల విడుదల ఒప్పందంపై, ఆరు వారాల పాటు కాల్పుల విరమణ జరిపేందుకు చర్చలు జరుగుతున్న దశలో ఈ తీర్మానం ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుందని అమెరికా రాయబారి లిండా వ్యాఖ్యానించారు. అమెరికా అండ చూసుకునే రఫాలో అమెరికా తాజాగా పెద్దయెత్తున మారణహోమానికి పాల్పడిందని, అరబ్ లీగ్ సెక్రటరీ జనరల అహ్మద్ అబౌల్ గెయిత్ పేర్కొన్నారు. అమెరికా వైఖరి అంతర్జాతీయ వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బ తీస్తుందని అన్నారు. కూడా అమెరికా చర్యను ఖండించాయి. ఇజ్రాయిల్ బాంబు దాడులతో గాజా ఒక మృత్యు కూపంగా మారిపోయింది. అక్కడి ప్రజలకు మానవతా సాయం పూర్తిగా నిలిచిపోవడంతో లక్షలాది మంది ఆకలి రక్కసి కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నారు. పశు దాణా దొరక్క మూగ జీవాలు మృత్యుబారిన పడుతున్నాయి.

## సీట్ల సర్దుబాటుపై ఉద్ధవ్ థాకరేకు రాహుల్‌గాంధీ ఫోన్.....!



సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఇండియా ఫోరంలోని ప్రతిపక్ష పార్టీల మధ్య సీట్ల పంపకంపై చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఆప్, సమాజ్ వాదీ పార్టీలతో కాంగ్రెస్ సీట్ల ఒప్పందాలను కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. తాజాగా మహారాష్ట్రలోని 48 సీట్లలో ఎనిమిది స్థానాలపై నెలకొన్న అనిశ్చితిపై చర్చించేందుకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరేకు గురువారం ఫోన్ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రాహుల్ చేపడుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర ప్రస్తుతం మహారాష్ట్రలో కొనసాగుతోంది. దీంతో గురువారం ఉద్ధవ్‌తో సుమారు గంటసేపు మాట్లాడినట్లు సమాచారం. ముంబయిలోని ఆరు లోక్‌సభ స్థానాల్లో ముంబయి సౌత్ సెంట్రల్, ముంబయి నార్త్ వెస్ట్‌లలో మూడింటిలో కాంగ్రెస్ పోటీ చేయాలని భావిస్తున్నట్లు ఆవర్గాలు తెలిపాయి. ముంబయిలోని నాలుగు స్థానాలు సహా రాష్ట్రంలోని 18 లోక్‌సభ స్థానాల్లో ఉద్ధవ్ థాకరే పోటీ చేయాలనుకుంటున్నటుల తెలుస్తోంది. ఉద్ధవ్ థాకరే ముంబయి సీట్లలో అధిక స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. సీట్ల సర్దుబాటుపై రాహుల్, శరద్ పవార్ ఇప్పటికే ఫోన్‌లో చర్చలు జరిపారు. ఎంవీఏ కూటమి లోక్‌సభ సీట్ల సర్దుబాటు చివరి దశకు చేరుకుందని కాంగ్రెస్ వెల్లడించింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడి శివసేన పార్టీ (షిండే వర్గం చీలక ముందు) 22 నియోజకవర్గాల్లో పోటీ చేయగా.. 18 స్థానాల్లో విజయం సాధించింది. బిజెపితో 25 ఏళ్ల పొత్తును విఫలం చేస్తూ.. కాంగ్రెస్, ఎన్‌సిపిలతో మహావికాస్ అఘాడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అనంతరం శివసేన చీలిపోవడంతో ఆ ప్రభుత్వం కూలిపోయింది. షిండే వర్గం బిజెపితో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అదే సమయంలో శరద్ పవార్ ఎన్‌సిపిలోనూ చీలికలు ఏర్పడ్డాయి. అజిత్ పవార్ వర్గం షిండే–బిజెపి సంకీర్ణ ప్రభుత్వంలో చేరింది. ఈ ఫిరాయింపులు మహారాష్ట్రలోని ప్రతిపక్ష పార్టీల మధ్య సీట్ల చర్చలను క్లిష్టతరం చేశాయి.

## నెరుడా మృతిపై మళ్లీ దర్యాప్తు అప్పీల్స్ కోర్టు ఆదేశం



శాంటియాగో : చిలీలో 1973లో సైనిక కుట్ర చోటు చేసుకున్న కొద్ది రోజుల తర్వాత సంభవించిన నోబెల్ బహుమతి గ్రహీత పాబ్లో నెరుడా మృతిపై మళ్లీ దర్యాప్తు జరపాలని అప్పీల్స్ కోర్టు రూలింగ్ ఇచ్చింది. ఈ కమ్యూనిస్టు యోధుడు, సుప్రసిద్ధ సాహితీవేత్త మృతికి దారి తీసిన పరిస్థితులు స్పష్టం కావడానికి తాజా ఆదేశం దోహదడుతుందని న్యాయస్థానం పేర్కొంది. నెరుడా మరణ ధ్రువీకరణ పత్రంలో నమోదు చేసిన కేన్సర్ కాకుండా ఇతర కారణాలను కూడా పరిశీలించేందుకు కేసును తిరిగి తెరవాల్సిందిగా నెరుడా మేనల్లుడు రొడాల్ఫ్ రీయాస్ గత డిసెంబరులో కోర్టును ఆశ్రయించారు. అయితే న్యాయమూర్తి దాన్ని తిరస్కరించారు. ఆయనపై విష ప్రయోగం జరిగిందనడానికి సాక్ష్యాధారాలున్నాయని కెనడా, డెన్మార్క్, చిలీలకు చెందిన నిపుణులు కనుగొన్నారని రీయాస్ తెలిపారు. నెరుడా శరీరంలో పెద్ద మొత్తంలో విష పదార్థం వుందని డానిష్, కెనడా ప్రయోగశాలల్లో జరిగిన పరీక్షల్లో తెలిసింది. ఈ విషం వల్ల ఆయన నాడీ వ్యవస్థ మొత్తం కుప్పకూలిందని రీయాస్ పేర్కొన్నారు. ఆయనపై విష ప్రయోగం జరిగిందంటూ ఆయన డ్రైవర్ దశాబ్దాల తరబడి ఘోషిస్తూనే వున్నారు. దీనిపై ఇరువైపులా వాదనలు విన్న అప్పీల్స్ కోర్టు కింది కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసి, ఈ కేసుపై తిరిగి దర్యాప్తు చేయాలని ఆదేశించింది.

## బీబీసీ చైర్మన్‌గా భారతీయుడు....!




**లండన్ :** బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్(బీబీసీ) నూతన చైర్మన్‌గా తొలిసారిగా భారతీయ మూలాలున్న డాక్టర్ సమీర్ షా ఎంపికయ్యారు. 72 ఏళ్ల సమీర్ భారత్‌లోని ఔరంగాబాద్‌లో జన్మించారు. తర్వాత 1960లో బ్రిటన్‌కు వలస వెళ్లారు. టీవీ ప్రొడక్షన్, పాత్రికేయరంగంలో నాలుగు దశాబ్దాల అనుభవం గడించిన సమీర్ గతంలో బీబీసీ నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సేవలందించారు. బీబీసీలో సమకాలీన, రాజకీయ వ్యవహారాల విభాగం చీఫ్‌గానూ పనిచేశారు. బ్రిటన్ రాజు చార్లెస్–3 ఈవారమే సంబంధిత ఎంపిక ప్రక్రియకు ఆమోదముద్ర వేయడంతో గురువారం ఆయన నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. మార్చి నాలుగో తేదీ నుంచి నాలుగేళ్లపాటు ఈ పదవిలో కొనసాగే సమీర్ దాదాపు రూ.1.68 కోట్ల వార్షిక వేతనం అందుకోనున్నారు. బ్రిటన్ టెలివిజన్ రంగానికి చేసిన విశేష కృషికిగాను 2019లో దివంగత బ్రిటన్ రాణి ఎలిజబెత్–2 సమీర్‌ను కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్‌తో సత్కరించారు. 1998 నుంచి సొంతంగా జ్యూపిటర్ టీవీని ఈయన నడుపుతున్నారు. తర్వాత 1960లో బ్రిటన్‌కు వలస వెళ్లారు. టీవీ ప్రొడక్షన్, పాత్రికేయరంగంలో నాలుగు దశాబ్దాల అనుభవం గడించిన సమీర్ గతంలో బీబీసీ నాన్–ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సేవలందించారు. బీబీసీలో సమకాలీన, రాజకీయ వ్యవహారాల విభాగం చీఫ్‌గానూ పనిచేశారు.

## వైఫల్యాల మోడీ పదేళ్ళ పాలన!

నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి దాదాపు పదేళ్ళు పూర్తవుతున్నాయి. మరోసారి తనకే అధికారమని, ప్రపంచమంతా మనవైపే చూస్తుందని ఆయన ప్రకటించుకుంటున్నారు. ఏ ప్రయోజనాల కోసం ఎవరు ఏం మాట్లాడినా ఈ పదేళ్ళల్లో జరిగింది, జరుగుతున్నది ఏమిటో విజ్ఞత వున్న ప్రతి ఒక్కరికీ అర్థమయింది. అత్యధికమంది ప్రజలు ఎదుర్కొంటున్న ఆకలి, నిరుద్యోగం, దారిద్ర్యం, పన్నుల భారం, సామాజిక స్థితి గురించి వివిధ నివేదికలు వెలుగులోకి తెస్తూనే ఉన్నాయి. తాజాగా 'ఫ్యాన్' ఇండియా (ఫైనాన్షియల్ అకౌంటబులిటీ నెట్‌వర్క్ ఇండియా) బ్లాక్ పేపర్ పేరుతో నరేంద్ర మోడీ పాలనా వైఫల్యాలను విడుదల చేసింది. మోడీ అధికారంలోకి వచ్చే ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ లెక్కన ఈ పదేళ్ళలో దేశ యువతకు 20 కోట్ల ఉద్యోగాలు వచ్చి వుండాలి. అలాగే తయారీ రంగంలో పది కోట్ల మందికి ఉపాధి కలిపించి దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో ఈ రంగం వాటాను 17 శాతం నుండి 25 శాతానికి పెంచుతామన్నారు. ఉపాధి రంగంలో మహిళా కార్మికుల భాగస్వామ్యాన్ని పెంచి వారిని సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధిలోకి తెస్తామన్నారు. కాని జరిగింది ఏమిటీ? సిఎంఇ (సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామి) రిపోర్టు ప్రకారం గత ఐదు సంవత్సరాలుగా దేశ శ్రామికుల సంఖ్య 40 కోట్ల దగ్గరే నిలిచిపోయింది. 2012లో నిరుద్యోగుల సంఖ్య కోటి. 2018 నాటికి మూడు రెట్లు పెరిగి మూడు కోట్లకు, 2023 అక్టోబర్ నాటికి 4.20 కోట్లకు చేరింది. ఇండియా స్కిల్స్ రిపోర్టు ప్రకారం దేశంలోని నూతన గ్రాడ్యుయేట్లలో (25 సంవత్సరాలలోపు ఉన్నవారిలో) దాదాపు సగం మంది నిరుద్యోగులుగా వున్నారు. తయారీ రంగంలో 2012లో 12.8 శాతం మంది ఉపాధి పొందుతుండగా 2018 నాటికి 11.5 శాతానికి పడిపోయి, మోడీ లెక్కల మ్యాజిక్ చేసినా ఇప్పటికీ 12.8 శాతాన్ని దాటలేకపోయింది. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు 25 శాతానికి పెంచుతామన్న మోడీ హామీ ఒట్టిమాటేనని రుజువైంది. వ్యవసాయంలో ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో 1983లో 61 శాతం మంది పురుషులు ఉపాధి పొందుతుండగా 2021 నాటికి అది 37 శాతానికి, మహిళలు 75.5 శాతం నుండి 59 శాతానికి పడిపోయింది. మరో విషాదం కోవిడ్ కాలం. 2020 ఏప్రిల్ నుండి 2023 జూన్ మధ్య ఆరు కోట్ల మంది వలస కార్మికులు తిరిగి గ్రామీణ ప్రాంతాలకు చేరారు. మొత్తంగా 46 శాతం మంది ఆధారపడిన వ్యవసాయరంగం దేశ స్థూల ఉత్పత్తికి అందిస్తున్న వాటా కేవలం 15 శాతం మాత్రమే, ఇది వ్యవసాయ సంక్షోభ తీవ్రతకు నిదర్శనం. మోడీ పాలనా కాలంలో నిర్మాణ రంగం, వ్యవసాయ రంగాల్లో 10.5 నుండి 12 శాతం వేతనాలు పెరగగా, నిత్యావసర సరుకుల ధరలు మాత్రం 2021 ఏప్రిల్ 2023 మార్చి మధ్య 22 శాతం పెరిగాయి. అంటే ఈ కాలంలో గతంలో పొందుతున్న వేతనాల్లో పది శాతం నిజవేతనాలు తగ్గాయి. 2016 ఫిబ్రవరి 28న ప్రధాని నరేంద్ర మోడీ బడ్జెట్‌పై పార్లమెంట్‌లో మాట్లాడుతూ 2022 నాటికి (అప్పటికి దేశ స్వాతంత్ర్యానికి 75 సంవత్సరాలు పూర్తవుతుంది) 'రైతుల ఆదాయాన్ని రెండింతలు' (డబ్లింగ్ ఫార్మర్స్ ఇన్‌కమ్) చేస్తానన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల కంటే మరింత మెరుగ్గా రైతులను ఆదుకుంటామన్నారు. ఆశోక్ ధాల్వారు కమిటీ వేశారు. 2016 నాటికి రైతులకు నెలకు అందుతున్న ఆదాయం రూ.8,058 నుండి 2022 నాటికి రూ. 22,610కు పెరిగేటట్లు ప్రతి సంవత్సరం రైతుల ఆదాయాన్ని 10.4 శాతం పెంచుతామని హామీ ఇచ్చారు. వివిధ కారణాలతో పంటలు నష్టపోతున్న రైతులను లాభదాయకమైన ఇన్సూరెన్స్ విధానం తెస్తామన్నారు. ధరల నియంత్రణ నిధిని ఏర్పాటు చేసి పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. వ్యవసాయ కుటుంబాల సర్వే వివరాలను 2021 తర్వాత మోడీ ప్రభుత్వం ప్రకటించడం మానేసింది. 2021 సర్వే నివేదిక ఆధారంగా రైతు కుటుంబాలకు నెలకు అందుతున్న ఆదాయం రూ.10,218 మాత్రమే. 2022 నాటికి రూ.22,610 ఆదాయం పెంచుతామన్న మాటేమిటి? మోడీ పాలించిన 2014–2022 మధ్య నేషనల్ క్రైమ్ రిపోర్టు ప్రకారం 1,00,474 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అంటే గత తొమ్మిది సంవత్సరాల్లో ప్రతి రోజు 30 మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. బిజెపి పాలనా కాలంలో పంటల పెట్టుబడి ఖర్చులు భారీగా పెరగడం, గిట్టుబాటు ధరలు అందకపోవడం, బ్యాంకుల రుణపరపతి పెద్ద ఎత్తున తగ్గిపోవడం ప్రధాన కారణాలు. రైతు వ్యవసాయాన్ని కార్పొరేట్ వ్యవసాయంగా మార్చాలన్నది బిజెపి లక్ష్యం. వ్యవసాయాన్ని కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా రైతులు పోరు బాట పట్టారు. అందులో భాగంగా ఢిల్లీ పరిసరాల్లో గతంలో, ఇప్పుడు రైతులు సమరశీలంగా ఉద్యమిస్తున్నారు. అన్నదాతలను పరాయి పాలకుల కంటే ఘోరంగా మోడీ పాలన అణచివేస్తున్నది. విదేశాల్లో దాచుకున్న నల్లధనాన్ని బయటకు తెచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తానని పదేళ్ళ క్రితం మోడీ దేశ ప్రజలకు హామీ ఇచ్చారు. పన్నులు పెరగవని, మధ్యతరగతి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్రాల్లో వసూలు అవుతున్న పన్నుల్లో 50 శాతం రాష్ట్రాలకు ఇవ్వాలని 2013 అక్టోబర్ నెలలో గుజరాత్‌లో జరిగిన 14వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అదానీ ప్రత్యేక విమానంలో మోడీ ఢిల్లీకి వెళ్ళి ప్రధానమంత్రిగా అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే సంపదపై పన్నును రద్దు చేశారు. 2012–13 నాటికి 119 రకాల సరుకులపై పన్నుల విధానం వుండగా మోడీ పాలనా కాలంలో పన్నులు లేని సరుకులు చివరకు శ్మశానాల్లోని కట్టెలపై, చిన్న పిల్లలు వాడే పెన్సిళ్ల మీద కూడా పన్నుల భారం వేశారు.

# అల్లం తీసుకోవడం వల్ల ఇన్ని ప్రయోజనాల....?




అల్లం తీసుకోవడం వల్ల ఇన్ని ప్రయోజనాల? అల్లం అంటే తెలియని వాళ్ళు ఎవరు ఉండరు.కానీ అల్లంలో ఉండే ఔషద గుణాలు మీలో ఎంతమందికి తెలుసు?అల్లం బిర్యాని చేయడంలో,చికెన్,మటన్, కూరలలో వేసే ఒక మసాలా అని మాత్రమే తెలుసు. కానీ దీన్ని తినటం వల్ల కలిగే ప్రయోజనాలు మనలో కొంతమందికి మాత్రమే తెలుసు.దీనిలో యాంటిమెటిక్ పుష్కళంగా ఉండటం వల్ల దగ్గు,తలపోటు,గొంతునోపి,జలుబు వంటి సమస్యలనుండి ఉపశమనం లభిస్తుంది.గొంతునొప్పి తలనొప్పి తరచూ మిమ్మల్ని ఇబ్బంది పెడుతూ ఉంటే వెంటనే ఒక చిన్న అల్లం ముక్క టీ లో మరగించి ఆ టీ తాగడం వల్ల వెంటనే ఆ సమస్య నుండి బయటపడతారు.దగ్గు జలుబుతో ముక్కుదిబ్బడ ఎక్కువగా బాదిస్తుంటే వెంటనే ఒక గ్లాస్ పాలలో చిటికెడు పసుపుతో పాటు ఒక ముక్క అల్లం వేసి బాగా కాచి తాగితే ముక్కుదిబ్బడ వదిలి,దగ్గు జలుబు తగ్గువెూహం పడతాయి.ఇలా రోజుకి రెండు సార్లు తీసుకుంటే పూర్తిగా నయమవుతుంది. ఆడవారిలో నెలసరి సమయంలో వచ్చే తిమ్మిర్లు అధిక రక్తస్రవం కాకుండా కంట్రోల్లో ఉంచుతుంది.దీన్ని రోజు ఆహారంలో చేర్చి తీసుకుంటే జుట్టు పెరుగుదలలో సహాయపడుతుంది. చర్మ సమస్యల్ని తగ్గిస్తుంది.అల్లం తరచుగా తీసుకోవడం వల్ల మగవారిలో శుక్రకణాల సంఖ్య మెరుగుపడుతుంది.అంతే కాకుండా ఆరోగ్యాకరమైన నాణ్యత గల శుక్రకణాలు తయారావుతాయి.అంతేకాదు రక్తపోటును తగ్గించి రక్తాన్ని శుద్ధిచేసి రక్తంలోని మాలినాలని బయటకి తరిమికొడుతుంది.వ్యర్థ పదార్దాలను చెడు కొలస్ట్రాలను కరిగించడంలో ఎంతో సహాయాడుతుంది.శరీర బరువును తగ్గించి శరీర ఉష్ణోగ్రత పెంచుతుంది.ఇలా చెప్పుకుంటూ పోతే ఈ అల్లంలో ఎన్నో ఔషద గుణాలు ఉన్నాయి.దీనిలో ఆకలిని తగ్గించే గుణాలు ఉండటం వల్ల అధిక బరువుని నివారిస్తుంది.

# కూరల్లో వేసే ఈ పదార్థంతో బోలెడు లాభాలు?




కసూరి మేతి ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తుంది. దీనిని వాడడం వల్ల శ్వాస సమస్యలు కూడా ఈజీగా తగ్గుతాయి. దగ్గు, శ్లేష్మం, కఫం వంటి సమస్యలను తగ్గించడంలో కసూరి మేతి మనకు చాలా బాగా ఉపయోగపడుతుంది.ఇంకా అంతేకాకుండా కసూరిమేతిని తీనుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.కాలానుగుణంగా వచ్చే అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉంటాము.కసూరి మేతిని వాడడం వల్ల చర్మం పొడిబారడం, చర్మం నిర్జీవంగా మారడం వంటి సమస్యలు తగ్గుతాయి. చర్మం ప్రకాశవంతంగా తయారవుతుంది. కసూరి మేతిని వాడడం వల్ల మనం సులభంగా బరువు తగ్గవచ్చు. అలాగే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు కూడా కసూరిమేతిలో ఎక్కువగా ఉంటాయి.ఇవి చర్మ ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి.బరువు తగ్గడంలో కూడా కసూరి మేతి మనకు మేలు చేస్తుంది. దీనిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది.దీనిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది.ఎక్కువగా ఆకలి వేయకుండా ఉంటుంది. అలాగే దీనిలో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి.కసూరి మేతి యాంటీ ఇన్ ప్లామేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. దీనిని ఉపయోగించడం వల్ల కీళ్ల నొప్పులు, శరీరంలో వాపులు, మంట వంటి సమస్యలు తగ్గుతాయి. ఇక షుగర్ వ్యాధిని అదుపులో ఉంచడంలో కూడా కసూరి మేతి మనకు సహాయపడుతుంది. రక్తంలో స్థాయిలను అదుపులో ఉంచడంలో, ఇన్సులిన్ సెన్సెటివిటిని మెరుగుపరచడంలో కసూరి మేతి మనకు సహాయపడుతుంది.చల్లటి వాతావరణం కలిగి ఉన్న వారు కసూరి మేతిని వాడడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా కసూరి మేతి మనకు సహాయపడుతుంది. కసూరి మేతిని వాడడం వల్ల ఉబ్బరం, అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి.కసూరి మేతిలో క్యాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి.

## నీరు ఎప్పుడెప్పుడు తాగితే మంచిది...?




మనం ఆరోగ్యంగా జీవించాలంటే ఖచ్చితంగా నీరు తాగడం అవసరం. అసలు నీరు లేని ప్రపంచాన్ని ఊహించుకోవడం కష్టం. ఇక మన శరీరంలో డెబ్బై శాతం నీరు మాత్రమే ఉంటుంది.అన్నం తినకపోయినా కొన్నాళ్ళు బ్రతక వచ్చు ఏమో కానీ నీరు తాగకపోతే మాత్రం ఎక్కువ రోజులు బ్రతకలేము.నీరు ఎప్పుడు తాగితే ఆరోగ్యానికి మేలు కలుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం. మనం స్నానం చేసే ముందు వేడినీరు తాగడం వల్ల రక్తపోటు చాలా ఈజీగా అదుపులో ఉంటుంది.నిజానికి స్నానం చేయడానికి ముందు వేడి నీటిని తాగడం వల్ల శరీరాన్ని లోపలి నుంచి వేడి చేస్తుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది కాకుండా చెమట పట్టిన తర్వాత, మసాజ్ చేసిన తర్వాత, ఆవిరి పట్టిన తర్వాత లేదా నీటిని తాగవచ్చు. వ్యాయామానికి ముందు తర్వాత నీరు తాగడం చాలా అవసరం.నిద్రపోయే ముందు నీరు తాగడం వల్ల రాత్రిపూట శరీరం హైడ్రేట్గా ఉంటుంది. టాక్సిన్లను ఆటోమేటిక్గా బయటకు పంపుతుంది. ఇది కాకుండా నిద్రపోయే ముందు నీరు తాగడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది మాత్రమే కాదు కడుపు నొప్పి లేదా తిమ్మిరి నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది.ఆహారం తినే ముందు నీరు తాగడం వల్ల జిఐ ట్రాక్ట్ క్లియర్ అవుతుందని, బరువు తగ్గించే ప్రయాణంలో మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

## బెండకాయని తినకపోతే ఇన్ని లాభాలు కోల్పోతామ?




బెండకాయని తినకపోతే ఇన్ని లాభాలు కోల్పోతామ ?మనం తినే కూరగాయలన్నిటికి ఒక్కోదానికి ఒక్కో ప్రత్యేకత ఉంది.వీటిలో బెండకాయ కూడా ఒకటి.ఈ బెండకాయని ఆడవారి చేతి వేళ్ళతో పోలుస్తారు.అందుకే దీన్ని ఇంగ్లిష్ లో లేడీస్ ఫింగర్ అని పిలుస్తారు. అయితే ఎన్నో అద్భుతమైన ఆరోగ్య లక్షణాలు కలిగిన ఈ బెండకాయని చాలా మంది తినటానికి ఇష్టపడరు.అంత మంచి గుణాలున్న ఈ బెండకాయ గురించి మీరు తెలుసుకుంటే దీన్ని తినకుండా ఉండలేరు.మరి అవేంటో తెలుసుకుందాం. కాలంతో పనిలేకుండా ఎల్లపుడు అందుబాటులో ఉండే కూరగాయలలో బెండకాయ ఒకటి.ఇది తక్కువ క్యాలరీలు మరియు ఎక్కువ ఫైబర్ కలిగి ఉంటుంది.ఇది మెదడుని చురుగ్గా ఉంచి శరీరానికి బలాన్ని చేకూరుస్తుంది.ఈ బెండకాయలో ఉండే మంచి గుణాలు ఒంట్లో ఉన్న కొవ్వుని తగ్గించి రక్తాన్ని శుద్ధి చేసి మధుమేహన్ని తగ్గిస్తుంది.ఈ బెండకాయ తినడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగి ఆకలిని పెంచుతుంది. అయితే బెండకాయని ఎలా తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. బెండకాయలో తక్కువ క్యాలరీలు ఉండటం వల్ల వేపుడు చేసుకొని తింటే దీని వల్ల పెద్దగా ప్రయోజనాలు ఉండవని చెప్తున్నారు నిపుణులు. వాటిని పచ్చి కాయలుగా తినటం వల్ల మధుమేహనికి చెక్ పెట్టవచ్చు. బెండకాయ ఉడకబెట్టి పులుసు రూపంలో తీసుకుంటే గుండె ఆరోగ్యాంగా ఉంటుంది. మలబద్ధకంతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. కంటి సమస్యలతో బాధపడేవారికి మెరుగైన చూపును అందిస్తుంది.పచ్చి బెండకాయ తినడం వల్ల చర్మం కాంతివంతంగా తయారావుతుంది.జుట్టు సమస్యలు చుండ్రు రాలడం వంటివి అదుపులో ఉంచుతుంది.కొంతమంది వీటిని ఇష్టంగా ఇంటిదగ్గరే పలురకాల కూరగాయలతో ఈ బెండకాయని కూడా పెంచుతుంటారు.వీటిని పిల్లలకి ఆహారంలో భాగంగా తినిపిస్తే మెదడు చురుగ్గా పనిచేసి మంచి తెలివితేటలుతో పెరుగుతారు.ఇన్ని మంచి గుణాలు ఔషదాలు ఉన్న ఈ బెండకాయని ఇకపై మీ ఆహారంలో భాగంగా చేసుకొని తినండి. ఆరోగ్యాన్ని కాపాడుకోండి.కాబట్టి ఖచ్చితంగా బెండకాయ తినండి. చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారు. అయితే ఎన్నో అద్భుతమైన ఆరోగ్య లక్షణాలు కలిగిన ఈ బెండకాయని చాలా మంది తినటానికి ఇష్టపడరు.అంత మంచి గుణాలున్న ఈ బెండకాయ గురించి మీరు తెలుసుకుంటే దీన్ని తినకుండా ఉండలేరు.మరి అవేంటో తెలుసుకుందాం.

# ఉల్లిగడ్డతో ఉపయోగాలు ఇన్నా!



ఉల్లిగడ్డ ఈ పేరు తెలియని వాళ్ళు ఎవరు ఉండరు.ఈ ఉల్లిగడ్డని ఉల్లిపాయ అని కూడ పిలుస్తారు.ఎవరిని అడిగినా చిన్న పెద్ద తేడా లేకుండా ఈ ఉల్లి గురించి చెప్తారు.ఎందుకంటే ఈ ఉల్లి లేకుండా ఏ వంటకం మొదలవ్వదు కాబట్టి. అయితే ఉల్లిగడ్డ ఒక్క వంటగదికి మాత్రమే పరిమితం కాదు.దీనిలో మనకి తెలియని ఎన్నో అద్భుతమైన ఔషద గుణాలున్నాయని మీకు తెలుసా?అయితే ఇక్కడ తెలుసుకుందాం. ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదు అంటారు.దీన్ని బట్టే అర్థం అవుతుంది ఈ ఉల్లికి ఈ బిరుదు ఎందుకు ఇచ్చారో అని.అంత మంచి ఔషద గుణాలు కలిగి ఉడటం వల్లే దీనికి ఆ గుర్తింపు వచ్చింది. ఇక పోతే ఇన్ని గుణాలు కలిగిన ఈ ఉల్లి గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఈ ఉల్లిలో విటమిన్ %జ% ఎక్కువగా ఉంటుంది.ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది.ఇది మంచి ఆంటిబయోటిక్ గా పని చేస్తుంది.దీనిలో ఆంటీఫంగల్, ఆంటిబ్యాక్టీరియల్ పుష్కళంగా ఉన్నాయి.అంతేకాదు దీనిలో ఎక్కువ మోతాదులో సల్ఫర్,అమోనియా వున్నాయి. అందుకే మనం ఉల్లిగడ్డని కోసినప్పుడు దీనిలో సల్ఫర్,అమోనియా,ఎక్కువగా ఉండటం వల్ల ఆ ఆవిరి ఘాటుకు మన కళ్ళలో నీళ్లు వస్తాయి.అయితే ఈ ఉల్లి రసం జుట్టు సమస్యలకి బాగా పని చేస్తుంది. తలలో చుండ్రుని నివారిస్తుంది.ఈ రసం జుట్టుకి మాడుకి బాగా పట్టించడం వల్ల,సమస్య తగ్గి జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. ఉల్లిని పేస్ట్ లా చేసి తలకి ప్యాక్ లా పెట్టుకుంటే కురులు మృదువుగా తయారయ్యి నిగనిగలాడతాయి.ఈ ఉల్లిగడ్డని ముక్కలుగా చేసి కొబ్బరినూనెలో వేసి వేడి చేసి గోరువెచ్చని నూనెని జుట్టుకి మాడుకి అప్లే చేసి మర్ధన చేయడం వల్ల బ్లెడ్ సర్కొలేషన్ బాగా జరిగి పొడవైనా అందమైన జుట్టు మీ సొంతం అవుతుంది.డైలీ ఉల్లిపాయ తినడం వల్ల చర్మసమస్యలు రాకుండా చర్మం ఎల్లపుడు సురక్షితంగా కాంతివంతంగా ఉంటుంది.మన పెద్దవాళ్ళు మజ్జిగన్నం లో పచ్చి ఉల్లిపాయని తినేవారు.

## తాటి ముంజలు తినడం వల్ల ఇన్ని ఉపయోగాలా..?



సమ్మర్ సీజన్ ఈసారి కాస్త ముందుగానే వచ్చేలా కనిపిస్తోంది.సూర్యుడు వేడి దాటికి తట్టుకునేందుకు ప్రజలు సైతం ఆరోగ్య పరంగా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి..ఈ సీజన్లో దొరికేటువంటి పండ్లు ఎక్కువగా తినడం వల్ల శరీరం డిహైడ్రేట్ కాకుండా ఉంటుంది.. ముఖ్యంగా పుచ్చకాయ, కర్బుజా కాయలు వంటి తినడం వల్ల నీటి శాతం ఎక్కువగా లభించడమే కాకుండా ప్రోటీన్లు కూడా ఎక్కువగా ఉంటాయి. వీటన్నిటి కంటే మానవ శరీరానికి మేలు చేసేటువంటి తాటి ముంజలు తినడం చాలా మంచిదట.గ్రామాలలో ఎక్కువగా తాటి ముంజలు దొరుకుతూ ఉంటాయి సిటీలలో కాస్త రేటు ఎక్కువ పెట్టి మరి కొంటూ ఉంటారు.. తాటి ముంజలలో విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ముఖ్యంగా ఇందులో %ూ% విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.. అలాగే జింక్, విటమిన్- B,C, ఐరన్ ఫాస్ఫరస్ పొటాషియం అంటివి కూడా పుష్కలంగా లభిస్తాయి. మన శరీరంలో నుండి వ్యర్థాలను సైతం బయటికి పంపించడానికి ఈ తాటి ముంజలు చాలా సహాయపడతాయి. అలాగే మలబద్ధక సమస్యను కూడా తగ్గిస్తాయి. వీటితో పాటు జీర్ణక్రియ శక్తి కూడా పెంచేలా సహాయపడతాయి. శరీరాన్ని సైతం చల్లపరిచే గుణం ఈ తాటి ముంజలలో పుష్కలంగా లభిస్తుంది.మొటిమలు తగ్గించడం ఎసిడిటీ సమస్యలను నిర్మూలించడం వంటి వాటిలో కూడా తాటి ముంజలు ఉపయోగపడతాయి.ముఖ్యంగా ప్రెగ్నెంట్ సమయంలో మహిళలు వీటిని తింటే మంచి బలాన్ని కూడా అంది స్తాయి.

## బొప్పాయి పండ్లను తినడం వల్ల కలిగే నష్టాలు....



ఇక బొప్పాయి పండ్లను తినడం వల్ల ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఈ పండ్లు దాదాపుగా మనకు సంవత్సరం పొడవునా అందుబాటులో ఉంటాయి. అయితే లాభాలు ఎన్ని ఉన్నాయో నష్టాలు కూడా అంతే ఉన్నాయి.థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు కూడా బొప్పాయి పండ్లను తినే విషయంలో ఖచ్చితంగా జాగ్రత్త వహించాలి.ఎందుకంటే ఇది సమస్యను మరింత పెంచేందుకు అవకాశం ఉంటుంది. ఖచ్చితంగా వీరు డాక్టర్ సూచన మేరకు బొప్పాయి పండ్లను తినాలి. అలాగే డయేరియా లేదా విరేచనాల సమస్య ఉన్నవారు ఈ పండ్లను తినకూడదు. తింటే సమస్య మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. అలాగే గుండె జబ్బులు ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు బొప్పాయి పండ్లను తినాలి. ఈ పండ్లను తినడం వల్ల హార్ట్ బీట్లో మార్పులు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే గుండె జబ్బులు ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు ఈ పండ్లను తినడం మంచిది.గర్భంతో ఉన్న మహిళలు బొప్పాయి పండ్లను తినకూడదు.

# హైకోర్ట్‌లో ఊరట...



బాలీవుడ్ నటి రియా చక్రవర్తికి ముంబయి హైకోర్ట్‌లో ఊరట లభించింది. నటుడు సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ 2020 జూన్ 14న అనుమానాస్పద స్థితిలో మరణించిన విషయం తెలిసిందే. అది ఆత్మహత్య కాదనీ, ముమ్మాటికీ హత్యేననీ, దీనికి కారణం రియా చక్రవర్తి, ఆమె కుటుంబ సభ్యులేనని ఆరోపిస్తూ సుశాంత్ కుటుంబసభ్యులు ముంబయిలో కేసు దాఖలు చేశారు. అంతేకాక సుశాంత్ బ్యాంక్ ఖాతా నుంచి 15కోట్లు రియా, రియా కుటుంబసభ్యులు బదిలీ చేసుకున్నారని, సుశాంత్‌కి రియా మాదకద్రవ్యాలను కూడా ఇచ్చేవారనీ సుశాంత్ కుటుంబసభ్యులు ఆరోపించారు. మనీలాండరింగ్, మాదకద్రవ్యాలు.. ఇలా పలు అంశాలపై ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ఈ విషయాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) రియాను ప్రశ్నించింది. కేసును సీబీఐకి అప్పగిస్తూ సుప్రీంకోర్ట్ అదేశాలు జారీ చేయడంతో రియా, ఆమె సోదరుడు షోవిక్ చక్రవర్తి జైలుకు కూడా వెళ్లారు. ఈ క్రమంలోనే రియా కుటుంబసభ్యులు దేశం దాటి వెళ్ల కుండా సీబీఐ ఎల్‌వోసీని జారీ చేసింది. దీంతో ఇటీవలే ముంబయి కోర్టును రియా ఆశ్రయించడంతో ఆమె కుటుంబసభ్యులపై సీబీఐ జారీ చేసిన లుక్‌అవుట్ సర్క్యులర్(ఎల్ఓసీ)ను రద్దుచేస్తూ ముంబయి హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం అదేశాలు జారీ చేసింది. ఈ అర్డర్‌పై నాలుగు వారాలు స్టే ఇవ్వాలని, సుప్రీంకోర్ట్‌లో అప్పీలు చేసుకునేందుకు గడువు అవసరమన్న సీబీఐ అభ్యర్ధనను కూడా హైకోర్ట్ తోసి పుచ్చింది. ఆ విధంగా కొద్దిలో కొద్ది రియా చక్రవర్తికి ఈ కేసులో ఊరట లభించినట్టయ్యిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



ఉష్ణోగ్రతలు పెంచడానికి సోనాలి రౌత్‌ను నమ్మండి! నటి తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌కి తీసుకువెళ్లింది మరియు ఆమె ఇటీవలి ఫోటో షూట్ నుండి సిజ్లింగ్ హాట్ ఫోటోను షేర్ చేసింది. ఫోటోలో, సోనాలి కెమెరా కోసం బ్రాను తొక్కేటప్పుడు కేవలం ఒక జత అండర్ ప్యాంట్ ధరించి కనిపించింది. సోనాలి తన నిరాడంబరతను పెద్ద టోపీతో కప్పుకుంది. ఆమె జుట్టును వదులుగా ఉంచి తన రూపాన్ని పూర్తి చేసింది. "క్యూరియాసిటీ ఈజ్ ది మైండ్ ఆఫ్ మైండ్!!!" అనే క్యాప్షన్‌తో ఆమె ఫోటోను షేర్ చేసింది. అభిమానులు కామెంట్స్ సెక్షన్‌లోకి వెళ్లి ఆమెను ప్రశంసలతో ముంచెత్తారు. "సెక్సీ," ఒక వ్యాఖ్య చదవబడింది. "సూపర్ హాట్," మరొకటి జోడించారు. "సెక్సీ మరియు హాట్టీయా నటి," మూడవ వినియోగదారు రాశారు. "సోనాలి మామ్ మీరు చాలా అందంగా ఉన్నారు @ఐసోనాలిరాట్" అని నాల్గవ వినియోగదారు చెప్పారు. "సాస్సీ హాట్ స్టార్," ఐదవ వ్యాఖ్య చదవబడింది. హాట్ ఫోటోలు మరియు వీడియోలను షేర్ చేయడానికి సోనాలి తరచుగా సోషల్ మీడియాను తీసుకుంటుంది. ఇటీవల, సోనాలి తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లోకి వెళ్లి, పింక్ రంగు మేజి మరియు బ్రీఫ్ సెట్‌ను ధరించి కనిపించిన వీడియోను వదిలివేసింది. ఆమె కెమెరాలో చిత్రీకరిస్తున్నప్పుడు ఆమె తన వంపులను ప్రదర్శిస్తోంది.

# మా సినిమాకు పిల్లలు రావొద్దు..






తమ సినిమాకి 'ఏ' సర్టిఫికెట్ రావడంపై 'తంత్ర' మూవీ టీమ్ స్పందించారు. మా సినిమాకు పిల్లలు రావద్దని హెచ్చరిస్తూ స్వయంగా చిత్రబృందమే పోస్టర్‌ని విడుదల చేయడం విశేషం. అనన్య నాగళ్ల ప్రధాన భూమిక పోషించిన ఈ హారర్ చిత్రంలో ధనుష్ రఘుముద్రి ఆమెకు జోడీగా నటించాడు. శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకుడు. నరేష్‌బాబు పి., రవి చైతన్య నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయని, సినిమాపై అంచనాలు పెంచాయని చిత్రబృందం తెలిపింది. అతి త్వరలో ట్రైలర్‌ని, త్వరలో సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్, కుశాలిని ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: సాయిరామ్ ఉదయ్, విజయభాస్కర్ సద్దాల, సంగీతం: ఆర్.ఆర్.ధృవన్.

# ఫ్యామిలీస్టార్ సందడి షురూ?




కొన్ని సినిమాలు విడుదలకు ముందే ఆసక్తిని రేకెత్తిస్తూ వుంటాయి. అలాంటి సినిమానే విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీస్టార్'. ఈ సినిమాపై ఇంత హైప్ రావడానికి కారణం 'గీతగోవిందం' సినిమానే అని చెప్పాలి. విజయ్ దేవరకొండ హీరోగా పరశురామ్ తెరకెక్కించిన ఆ సినిమా అప్పటివరకూ దేవరకొండపై ఉన్న 'అర్జున్‌రెడ్డి' ఇమేజ్‌ని పూర్తిగా మార్చేసింది. ఓ కొత్త విజయ్‌ని తెరపై ఆవిష్కరించింది. దేవరకొండ విజయ్ కెరీర్‌లో తొలి వందకోట్ల సినిమాగా నిలిచింది 'గీతగోవిందం'. ఇప్పుడు మళ్లీ వారిద్దరి కలయికలో సినిమా అంటే అంచనాలు ఆకాశంలో ఉండటం కామనే. ఈ సినిమా చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. ఏప్రిల్ 5న ఈ చిత్రాన్ని విడుదల చేయాలని నిర్మాత దిల్ రాజు సంకల్పించిన విషయం విదితమే. అందుకే షూటింగ్‌ని శరవేగంగా పూర్తి చేసేపనిలో ఉన్నారు దర్శకుడు పరశురామ్ . విడుదలకు ఇంకా అయిదు వారాలే సమయం ఉండటంతో ప్రమోషన్స్ కూడా వెరైటీగా ప్లాన్ చేశారట దిల్ రాజు. ఓ వైపు ప్రమోషన్ పనులూ, మరోవైపు నిర్మాణానంతర కార్యక్రమాలు.. అన్నీ సిస్టమేటిగ్గా జరిగేలా ప్లాన్ చేశారట దిల్‌రాజు. ఇందులో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. 'గీత గోవిందం' తరహాలోనే సున్నితమైన పాయింట్‌తో.. వినోదంతో కూడిన ప్రేమకథగా ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారట పరశురామ్. ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా కట్టిపడేస్తాయని చెబుతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కె.యూ.మోహనన్, సంగీతం: గోపీసుందర్, రచన-దర్శకత్వం: పరశురామ్.

# అమ్మాయిలు.. అమ్మాయిలే!



టీనేజ్ చాలా సంక్లిష్టమైన దశ. కానీ ఆ మలుపులో పిల్లల్ని అర్థం చేసుకునేదెవరు, మనోభావాలను పట్టించుకునేదెవరు? ఒకప్పుడైతే వయసు ఎలా వచ్చిందో, ఎలా వెళ్లిందో కూడా తెలియని పరిస్థితి. ఇప్పుడలా కాదు. పిల్లలు ఎన్నో చూస్తున్నారు, తెలుసుకుంటున్నారు. అన్నిటికీ మించి తమకేం కావాలనే స్పష్టత ఉంటున్నది. ఈ అంశాన్ని ఎత్తి చూపే చిత్రమే Girls Will Be Girls. ఆ ఇతివృత్తం నచ్చేసి.. నటి రిచా చద్దా నిర్మాతగా వ్యవహరించారు. ఎక్కువశాతం మహిళలే పనిచేసిన ఈ చిత్రానికి శుచి తలాటి దర్శకురాలు. అమెరికాలో జరిగిన సండాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమా ఆడియన్స్ అవార్డు గెలుచుకొంది. నాయికగా నటించిన ప్రీతి పాణిగ్రాహి ప్రత్యేక పురస్కారాన్ని అందుకొన్నది. ఈ సందర్భంగా ప్రీతి గురించి చెప్పుకోవాల్సిందే. 22 ఏండ్ల ఈ యువతి.. పదహారేండ్ల అమ్మాయిలా నటించి మెప్పించింది. టీనేజర్ల ఉద్వేగాల గురించి బోల్డ్‌గా చర్చించిన ఈ చిత్రంలో నటించేందుకు మొదట్లో కాస్త ఇబ్బందిగా అనిపించిందట. అసలే తనకు వెండితెర కొత్త. పైగా సంప్రదాయ కుటుంబం. అయినా, వాస్తవ పరిస్థితులను కథ ప్రతిబింబిస్తున్నదనే అభిప్రాయంతో కుటుంబ సభ్యులు ప్రీతికి అండగా నిలిచారు. ప్రోత్సహించారు. త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది.

# క్రానిక్ కిడ్నీ డిసీస్ ఒకముఖ్యమైన ఆరోగ్య సమస్య భారతదేశ జాతీయ నియంత్రణ అథారిటీ ఆమోదం

PR24x7
Building Reputation Since 1999

బోఫ్రింగర్: సెంట్రల్డ్రగ్స్టాండర్డ్కంట్రోల్ఆర్గనైజేషన్ (సిడికో), ఎండ్-స్టేజ్కిడ్నీడిసీస్, హృదయనాళమరణం, మరియుక్రానిక్ కిడ్నీ డిసీస్ ఉన్నపెద్దలలో పురోగతి ప్రమాదంలో ఆసుపత్రిలో చేరడం ఉన్న రోగులకుమాత్రమే) లోనిరంతర క్షీణత ప్రమాదాన్నితగ్గించడానికి జార్డియన్స్ (ఎంపాగ్లిఫ్లోజిన్) 10% మాత్రలను ఆమోదించింది. సూచనఆమోదం మూత్రపిండ వైద్యనిపుణులు (నెఫ్రాలజిస్టు) మరియుహృ ద్రోగనిపుణులు (కార్డియాలజిస్టులు) అర్హతఉన్నరోగులలో చికిత్సకోసంజార్డియన్స్ 10% మాత్రలను ఉ పయోగించడానికి అనుమతిస్తుంది. పాలీసి స్టిక్కిడ్నీ డిసీస్ ఉన్నరోగులలోలేదాఇంట్రావీనస్ ఇమ్యునోసప్రెసివ్థెరపీ అవసరమయ్యే లేదా ఇటీవలఅదిచేయించుకున్న చరిత్రకలిగిన రోగులలో లేదా కంటే ఎక్కువ ప్రెడ్నిసోన్లే దాకిడ్నీవ్యాధికి సమానమైనరోగులలో సికోడి చికిత్స కోసంజార్డియన్సు ఫార్సుచేయబడదనిగమనించాలి. భారతదేశంలో సికోడితో నివసిస్తున్న అంచనావేసిన 3.3 కోట్ల మందిపెద్దలకు సంరక్షణ ప్రమాణాలను అభివృద్ధి చేయగల సామర్థ్యాన్ని ఈఆమోదం కలిగిఉంది మరియు సికోడి ఉన్నవ్యక్తులలో ఆసుపత్రిలో చేరేప్రమాదాన్నితగ్గించడం, అలాగే మూత్రపిండాల వైఫల్యానికి పురోగతిని ఆలస్యం చేయడం ద్వారా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలపై భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. "క్రానిక్ కిడ్నీ డిసీస్ ఒకముఖ్యమైన ఆరోగ్యసమస్య, మరియువ్యాధి పురోగతిని మందగింప జేసే మరియు ఫలితాలను మెరుగుపరిచే చికిత్సల కోసం గణనీయమైనఅ వసరంఉంది" అనిమేనేజింగ్డైరెక్టర్, గగన్దీప్సింగ్ బేడీఅన్నారు. త్రపిండవ్యాధితో బాధపడుతున్న వ్యక్తులు మరియు వారివైద్యులకు సహాయంచేయడంలో ఎంపాగ్లిఫ్లోజిన్ముఖ్యమైన పాత్రపోషించే ఆమోదం మరియు సంభావ్యతవిషయం గామేముచాలాసంతోషిస్తున్నాము. భారతదేశంలో లేనివైద్య అవసరాలను తీర్చేవినూత్న పరిష్కారాలను తీసుకురావడానికి మానిబద్ధతను కూడాఇదినొక్కిచెబుతుంది." డాక్టర్బృద్ధాభూరే ఈఅభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. "భారతదేశంలో సికోడి ఒకప్రధానఆరోగ్యసమస్య, ఇదిడయాబెటిస్, రక్తపోటు లేదాహృదయ సంబంధ వ్యాధులువంటి కొన్నిసాధారణ ప్రమాదకారకాల నుండి ఉత్పన్నమవుతుంది. సికోడి పురోగతి ఉన్న రోగులకు ఆసుపత్రిలోచేరడం, గుండెసంబంధిత సంఘటనలు, మూత్ర పిండాల వైఫల్యం మరియు మరణాల ప్రమాదంఎక్కువగాఉంటుంది. ఆరోగ్యంపైప్రభావంతోపాటు, సికోడి ఉన్నరోగులలో ఎక్కువభాగం విపత్కరమైనఆరోగ్య-వ్యయాన్నికూడాభరించవలసి ఉంటుంది. సికోడి యొక్కరోగనిరూపణసికోడి యొక్క వివిధ అంతర్లీ నకారణాలు మరియు/లేదాదశల ప్రకారంమారవచ్చుబీ దీనికి సికోడి ఉ న్నవివిధరోగులకు నిరూపితమైనచికిత్స-ఎంపికలు అవసరంకావచ్చు.

# బైజూస్ రవీంద్రన్‌కు భారీ షాక్....




**న్యూఢిల్లీ :** ఎడ్‌టెక్ స్టార్టప్ బైజూస్‌ను ఏర్పాటు చేసి కరోనా కాలంలో అత్యంత గుర్తింపు పొందిన ఆ సంస్థ వ్యవస్థాపకుడు బైజూ రవీంద్రన్ పరిస్థితి తారుమారైంది. విదేశీ మారకం ద్రవ్యం చట్టం (ఫెమా) నిబంధనలు ఉల్లఘించిన ఆరోపణల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తీవ్ర చర్యలకు దిగింది. విదేశీ ప్రయాణాలపై నిషేధం విధిస్తూ రవీంద్రన్‌కు లుక్‌ఔట్ నోటీసులు జారీ చేసింది. గత ఏడాది బెంగళూరులో రెండు కార్యాలయాలతో పాటు ఆయన నివాసంలో ఇడి సోదాలు జరిపింది. దాదాపు రూ.9,362 కోట్ల లావాదేవీల విషయంలో ఫెమా నిబంధనలు ఉల్లంఘించినట్లు ఆరోపణలున్నాయి. ఇప్పటికే రవీంద్రన్‌పై ఆన్ ఇంటిమేషన్ లుకౌట్ సర్క్యులర్ అమల్లో ఉంది. విదేశాలకు వెళ్లినప్పుడు ఇమ్మిగ్రేషన్ అధికారులు ఇడికి ముందుగానే సమాచారం అందజేయాల్సి ఉంటుంది. తాజాగా పూర్తిస్థాయి లుకౌట్ సర్క్యులర్ జారీ అవడంతో ఇకపై దేశం విడిచి వెళ్లడానికి ఆస్కారం ఉండదు. ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బైజూస్‌కు తాజా ఇడి చర్యలు మరింత ప్రతికూలతను పెంచనున్నాయి. నగదు లభ్యత సమస్యలతో ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితికి దిగజారింది.

## గెలాక్సీ ఎస్ 24 సిరీస్ అభివృద్ధి అత్యంత లాభదాయకం..



**హైదరాబాద్ :** గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌ను అభివృద్ధి చేయడం నా కెరీర్‌లో అత్యంత లాభదాయకమైన కాలమని, మొబైల్ ఏఐ యుగానికి స్వాగతం పలుకుతున్నామని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్, ఎంఎక్స్ బిజినెస్ హెడ్, ప్రెసిడెంట్ డా. టీఎం. రోహ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఇంజనీర్‌గా, తాను నమ్మశక్యం కాని ఆవిష్కరణలకు ఎన్నో ఉదాహరణలను చూశాను, కానీ, ఏఐ అనేది ఈ శతాబ్దపు అత్యంత పరివర్తనాత్మక సాంకేతికత అన్నారు. కొంతమంది ఇంజనీర్లు అటువంటి సమూల మార్పులు చేయగల సంభావ్యత కలిగిన సాంకేతికతతో పాల్గొనడానికి అవకాశం పొందుతారన్నారు. ఇది శాంసంగ్, మొబైల్ పరిశ్రమకు మాత్రమే కాకుండా, మానవాళికి గొప్ప మార్పును తెస్తుందన్నారు. ఫోన్‌లలో ఏఐను అనుసంధానించబడినప్పుడు, దానిని సరళంగా చెప్పాలంటే, ఒక విప్లవం అన్నారు. మొబైల్ అనుభవాలకు ఇది సరికొత్త యుగమన్నారు. శాంసంగ్ గెలాక్సీ ఇందులో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. మొబైల్ పరికరాలు ఏఐకి ప్రాథమిక యాక్సెస్ పాయింట్‌గా మారతాయన్నారు. శాంసంగ్ గెలాక్సీ తమ విస్తృత, సమగ్రమైన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో, ఆవిష్కరణల వారసత్వం, బహిరంగ సహకారంతో – దాని ప్రపంచ విస్తరణను వేగవంతం చేయడానికి గొప్ప స్థానంలో ఉందన్నారు.

## నిఫ్టీ ఆల్ టైమ్ రికార్డ్....!



**ముంబై :** బెంచ్‌మార్క్ ఇండెక్స్‌లు రోలర్‌కోస్టర్ రైడ్ చేశాయి. ఇంట్రాడేలో ఒక శాతం మేర పతనమైన నిఫ్టీ, చివరికి సెషన్‌ను ఒక శాతం లాభంతో ముగించింది. మాన్యుఫాక్చరింగ్ పీఎంఐ (62) ఫిబ్రవరిలో ఐదు నెలల గరిష్టానికి, సర్వీసెస్ పీఎంఐ (61.5) ఏడు నెలల గరిష్టానికి చేరుకున్నాయి. మాక్రో ఎకనమిక్ డేటా మెరుగ్గా ఉండడం మార్కెట్‌కు కలిసొచ్చింది. ఐటీ, ఆటో మొబైల్ షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో సెన్సెక్స్ గురువారం 535 పాయింట్లు (0.74 శాతం) లాభపడి 73,158 దగ్గర సెటిలయ్యింది. ఒకానొక దశలో 21,875 వరకు పడిన నిఫ్టీ, చివరికి 162 పాయింట్లు లాభంతో 22,217 దగ్గర ముగిసింది. ఇంట్రాడేలో 22,252.50 లెవెల్ దగ్గర ఆల్ టైమ్ హైని ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ నమోదు చేసింది. సెషన్ మొత్తం మార్కెట్ నెగెటివ్‌లో కదిలిందని, చివరి గంటలో మాత్రం ఒక్కసారిగా బయ్యింగ్ వచ్చిందని ఎనలిస్టులు పేర్కొన్నారు. గ్లోబల్ మార్కెట్‌లు పాజిటివ్‌గా కదలడంతో పాటు దేశ ఆర్థికవ్యవస్థ మెరుగ్గా ఉండడంతో మార్కెట్ దూసుకుపోయిందని చెప్పారు. మిడ్, స్మాల్ క్యాప్ షేర్లు ఇంకా బేర్స్ గుప్పిట్లోనే ఉన్నాయని, ఓపెనింగ్ సెషన్‌లో మార్కెట్‌ను కిందకి లాగాయని ప్రొగ్రెసివ్ షేర్స్ డైరెక్టర్ ఆదిత్య గగ్గర్ పేర్కొన్నారు. బ్యాంక్ నిఫ్టీ మినహా మిగిలిన ఇండెక్స్‌లు లాభాల్లో క్లోజయ్యాయని, ఐటీ, ఆటో ఇండెక్స్‌లు ఎక్కువగా లాభపడ్డాయని అన్నారు. డైలీ చార్ట్‌లో నిఫ్టీ పెద్ద గ్రీన్ క్యాండిల్‌ను ఏర్పరిచిందని, 23,120 లెవెల్ వైపు కదులుతోందని అంచనా వేశారు. ఎఫ్ అండ్ ఓ వీక్లి ఎక్స్‌పైరి కావడంతో వోలటాలిటీ కనిపించిందని, దిగువన నిఫ్టీకి 21,900 దగ్గర సపోర్ట్ లభించిందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ ఎనలిస్ట్ రూపక్ దే అన్నారు. ముమంటం పాజిటివ్‌గా మారిందని, నిఫ్టీ షార్ట్ టెర్మ్‌లో 22,400-22,600 వరకు కదలొచ్చన్నారు. దిగువన 22,100 దగ్గర సపోర్ట్ దొరుకుతుందని చెప్పారు. జపనీస్ మార్కెట్ బెంచ్‌మార్క్ ఇండెక్స్ నికాయ్ 225 ఇండెక్స్ గురువారం కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. మాక్రో ఎకనమిక్ డేటా మెరుగ్గా ఉండడం మార్కెట్‌కు కలిసొచ్చింది. ఐటీ, ఆటో మొబైల్ షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో సెన్సెక్స్ గురువారం 535 పాయింట్లు (0.74 శాతం) లాభపడి 73,158 దగ్గర సెటిలయ్యింది.


# రేటు తగ్గించే పరిస్థితి లేదు....

ముంబై: బ్యాంకులకు తానిచ్చే రుణాలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వసూలు చేసే వడ్డీరేటు- రెపోను తగ్గించే పరిస్థితి ప్రస్తుతం లేదని గవర్నర్ శక్తికాంతదాస్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ద్రవ్య విధాన కమిటీ ఉద్ఘాటించింది. అదే జరిగితే.. ధరలు తగ్గుదలకు ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలు ప్రయోజనం లేకుండా పోతాయని అభిప్రాయపడింది. ధరల కట్టడే ఆర్‌బీఐ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేసింది. ఈ నెల ప్రారంభంలో జరిగిన ఆర్‌బీఐ పాలసీ సమీక్షా సమావేశం మినిట్స్ ఈ అంశాలను వెల్లడించాయి. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం, అంతర్జాతీయంగా పెరిగిన క్రూడ్ ధరలు, దీనితో ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం భయాల నేపథ్యంలో ఈ సవాలును అధిగమించడానికి ఆర్‌బీఐ 2022 మే నుంచి 2023 ఫిబ్రవరి నాటికి రెపో రేటును 250 బేసిస్ పాయింట్లు పెంచింది. దీనితో ఈ రేటు 6.5 శాతానికి చేరింది. అయితే ద్రవ్యోల్బణం కొద్దిగా అదుపులోకి వస్తుందన్న సంకేతాల నేపథ్యంలో ఈ నెల ప్రారంభ సమీక్ష సహా గడచిన ఐదు ద్వైమాసిక సమావేశాల్లో యథాతథ రేటు కొనసాగింపునకే ఆర్‌బీఐ పెద్దపీట వేసింది. రిటైల్ ద్రవ్యోల్బణం 2 శాతం ప్లస్, 2 శాతం మైనస్‌తో 4 శాతంగా ఉండాలని కేంద్రం




ఆర్‌బీఐకి నిర్దేశిస్తున్నప్పటికీ తమ లక్ష్యం 4 శాతమేనని గవర్నర్ శక్తికాంతదాస్ స్పష్టం చేస్తూ వస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వినియోగ ధరల సూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 5.4 శాతం నుంచి 4.5 శాతానికి తగ్గుతుందని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 4వ త్రైమాసికంలో 5 శాతం ద్రవ్యోల్బణం నమోదవుతుందని ఆర్‌బీఐ భావిస్తోంది. తగిన స్థాయిలో వర్షపాతం నమోదయితే.. 2024-25 క్యూ1,క్యూ2, క్యూ3, క్యూ4లలో వరుసగా 5 శాతం, 4 శాతం, 4.6 శాతం, 4.7 శాతం చొప్పున ద్రవ్యోల్బణం నమోదవుతని పాలసీ సమీక్ష అంచనా వేసింది.

## దేశంవైపు విదేశీ సంస్థల చూపు....!



**న్యూఢిల్లీ :** దేశంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ)ను ఏర్పాటు చేసేందుకు విదేశీ సంస్థలు పెద్ద ఎత్తున ఆసక్తి కనబరుస్తున్నాయి. భారత్‌లో నిర్మాణ రంగ వ్యయాలు తక్కువగా, నైపుణ్యం-ప్రతిభ కలిగిన ఉద్యోగుల లభ్యత ఎక్కువగా ఉండటం వల్లే ఆయా దేశాల్లోని కంపెనీలు తమ జీసీసీల కోసం ఇటువైపు చూస్తున్నాయని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ కొల్లీర్స్ ఇండియా అంటున్నది. 'భారత్‌లో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు-నూతన విశ్వాసం' పేరుతో బుధవారం ఓ నివేదికను కొల్లీర్స్ ఇండియా విడుదల చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2024-25) 4.5 నుంచి 5 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌ను విదేశీ కంపెనీలు లీజుకు తీసుకోవచ్చని కొల్లీర్స్ అంచనా వేస్తున్నది. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో ఏ గ్రేడ్ కార్యాలయ స్థలాలకు డిమాండ్ మరింతగా ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అలాగే 2022-23లో దేశంలోని 6 ప్రధాన నగరాల్లో 3.95 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లీజుకు పోయిందని గుర్తుచేసింది. నిజానికి దేశీయ ఆఫీస్ స్పేస్ డిమాండ్‌లో 40 శాతం జీసీసీ కంపెనీలదేనని కొల్లీర్స్ పేర్కొన్నది. కాగా, దేశంలోని ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ జీసీసీల ఏర్పాటును విదేశీ బహుళజాతి సంస్థలు పరిశీలిస్తున్నాయని చెప్తున్నది.

## ఆ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే క్రెడిట్ కార్డు అందజేత..

# కేవలం రూ.2 వేలు డిపాజిట్ చేస్తే చాలంతే..!




ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ)కి లింక్ చేసిన సురక్షిత క్రెడిట్ కార్డ్ విలువైన ప్రత్యామ్నాయం కావచ్చు. ఈ తరహా కార్డులను సిబిల్ స్కోర్ ఉన్నా పొందడం చాలా సులభం. సాధారణంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు హామీతో కూడిన రాబడిని అందిస్తాయి. అయితే ఇవి సురక్షితమైన క్రెడిట్ కార్డ్‌లకు కొలేటరల్‌గా పని చేస్తాయి. సురక్షిత క్రెడిట్ కార్డును ఉపయోగించడం ద్వారా వ్యక్తులు తమ సిబిల్/క్రెడిట్ స్కోర్‌లను మెరుగుపరచుకోవడంలో క్రెడిట్ చరిత్రను నిర్మించుకోవడంలో సహాయపడవచ్చు. ప్రస్తుత రోజుల్లో ఉద్యోగం చేసే వ్యక్తులు క్రెడిట్ కార్డ్‌ని పొందడం సులభంగా ఉంటుంది. అయితే ఎలాంటి క్రెడిట్ చరిత్ర లేని వారు క్రెడిట్ కార్డు పొందడం కాస్త కష్టంగా ఉంటుంది. ఇలాంటి వారికి ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ)కి లింక్ చేసిన సురక్షిత క్రెడిట్ కార్డ్ విలువైన ప్రత్యామ్నాయం కావచ్చు. ఈ తరహా కార్డులను సిబిల్ స్కోర్ ఉన్నా పొందడం చాలా సులభం. సాధారణంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు హామీతో కూడిన రాబడిని అందిస్తాయి. అయితే ఇవి సురక్షితమైన క్రెడిట్ కార్డ్‌లకు కొలేటరల్‌గా పని చేస్తాయి. సురక్షిత క్రెడిట్ కార్డును ఉపయోగించడం ద్వారా వ్యక్తులు తమ సిబిల్/క్రెడిట్ స్కోర్‌లను మెరుగుపరచుకోవడంలో క్రెడిట్ చరిత్రను నిర్మించుకోవడంలో సహాయపడవచ్చు. అయితే సురక్షితమైన క్రెడిట్ కార్డ్‌ల కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్ తెరవడానికి వివిధ బ్యాంకులు వేర్వేరు కనీస మొత్తాలను కలిగి ఉంటాయి. అయితే ఈ నేపథ్యంలో ఓ బ్యాంకులో కేవలం రూ. 2,000 ఎఫ్‌డీతో మీరు చాలా సింపుల్‌గా క్రెడిట్ కార్డును పొందవచ్చు. ఆ బ్యాంకుతో పాటు వడ్డీ వివరాలను తెలుసుకుందాం. స్టెప్ అప్ క్రెడిట్ కార్డ్ అనేది ఎస్‌బీఎం బ్యాంక్ (ఇండియా) లిమిటెడ్ అందించే సురక్షిత క్రెడిట్ కార్డ్.

# వంద మందితో బిజెపి తొలి జాబితా

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికలకు అధికార బిజెపి తొలి జాబితా వచ్చే వారం విడుదల చేయనుంది. ఈ తొలి వంద మంది పేర్ల జాబితాలో ప్రధాని నరేంద్ర మోడీ పేరు ఉంటుంది. షెడ్యూల్, మార్చి మొదటి వారంలో జరిగే కేంద్ర మంత్రి మండలి కీలక భేటీకి కొద్దిగా ముందు అటూ ఇటూగా ఈ శత జాబితా వెలుగులోకి రానుందని పార్టీ వర్గాలు శనివారం తెలిపాయి. వచ్చే గురువారం పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం జరుగుతుంది. ఇప్పటికే రూపొందించిన జాబితాపై మరో మారు సమీక్షించుకుని ఈ వంద మంది అభ్యర్థుల పేర్లను వెల్లడించేందుకు అవకాశం ఉంది. ఇటీవలి కాలంలో ప్రధాని మోడీ, అమిత్ షా తరచూ భేటీ అవుతూ వస్తున్నారు. ఇప్పటి రాజకీయ పరిణామాలను , వ్యూహప్రతివ్యూహాలను కూడా బేరీజు వేసుకుని సాగుతున్నారు. తొలి జాబితాలో మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ , స్మృతి ఇరానీ వంటి పేరుమోసిన వారి పేర్లే ఉంటాయని భావిస్తున్నారు. ప్రముఖుల పేర్లు తప్పించడం అత్యద్భుత పరిస్థితుల్లో కానీ జరగదని వెల్లడైంది. ఈ నెల 29వ తేదీన పార్టీ సిఇసి సమావేశం జరుగుతుంది. ఈసారి ఎన్నికలలో బిజెపి సొంతంగా 370 , ఎన్‌డిఎ కూటమి మిత్రపక్షాలతో కలిపితే 400 స్థానాలు దక్కించుకోవాలనేదే మోడీ షా ద్వయం లక్షంగా ఉంది. ఇందుకు అనుగుణంగానే తొలి జాబితాను సాధ్యమైనంత త్వరగా వెల్లడించి, పార్టీ శ్రేణులలో ఆత్మస్థయిర్యం కల్పించాల్సి ఉంటుందని మోడీ ఆలోచిస్తున్నారు.ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలలో కోరుకున్న సీట్లబలం సాధించుకోవడానికి యుపి , మరో నాలుగు ప్రధాన రాష్ట్రాలపై ఎక్కువగా దృష్టి సారించాల్సి ఉందని పార్టీ నేతలు కార్యరంగంలోకి దిగారు. శనివారం ఉత్తరప్రదేశ్‌పై ఎన్నికల వ్యూహం ఖరారు గురించి జరిగిన సమావేశంలో అమిత్ షా, సిఎం ఆదిత్యానాథ్, ఉప ముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్ మౌర్య, బ్రజేష్ పాథక్ ఇతరులు పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మొత్తం 80 స్థానాలలో బిజెపి గత లోక్‌సభ ఎన్నికలలో 62 సీట్లు తెచ్చుకుంది. బలం చాటుకుంది. యుపి తరువాత తెలంగాణ, రాజస్థాన్ చత్తీస్‌గఢ్‌లపై పార్టీ వర్గాలు దృష్టి సారించనున్నాయి. ఇప్పటికే తెలంగాణకు చెందిన బిజెపి నేతలు ఢిల్లీకి చేరుకున్నారు. లోక్‌సభలోని మొత్తం 543 స్థానాలలో దాదాపు 400 సీట్లలో విజయం పెద్ద రికార్డు అవుతుంది. అయితే పరిస్థితులు ఇందుకు అనుగుణంగానే ఉన్నాయని బిజెపి వర్గాలు ధీమాతో ఉన్నాయి. మోడీ ఇప్పుడు వారణాసి నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాగా అమిత్ షా గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి ఎంపిగా ఉన్నారు. వారణాసి మోడీకి తిరుగులేని విజయం తెచ్చిపెట్టింది. పూర్తి సెంటిమెంట్ కోణంలోనే దీనిని ఆయన ఎంచుకున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మోడీకి తన స్థానం నుంచి దాదాపుగా నాలుగున్నర లక్షల మెజార్టీ వచ్చింది. అయినప్పటికీ యుపిలోని ఈ ప్రధాన నియోజకవర్గంపై తన పట్టు సడలడకుండా ఆయన తరచూ ఇక్కడికి వెళ్లివస్తూ ఉన్నారు.

# భారత్ జోడో న్యాయ్ యాత్రలో ప్రియాంక



లక్నో : రాహుల్ గాంధీ సారథ్యంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర శనివారం ఉత్తర ప్రదేశ మొరాదాబాద్‌లో తిరిగి ప్రారంభమైంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా రాష్ట్రంలో యాత్ర చివరి ఘట్టంలో తన సోదరునితో కలిశారు. ఆమె రాహుల్‌తో కలసి అమ్రోహా, సంభల్, బులంద్‌శహర్, అలీగఢ్, హత్రాస్, ఆగ్రా మీదుగా యాత్రలో పాల్గొంటారని, ఆదివారం ఫతేపూర్ సిక్రీలో యుపి ఘట్టం యాత్ర ముగుస్తుందని కాంగ్రెస్ తెలియజేసింది. యాత్ర మొరాదాబాద్‌లో వివిధ ప్రాంతాల మీదుగా సాగినప్పుడు జనం 'రాహుల్ గాంధీ జిందాబాద్', 'ప్రియాంక గాంధీ జిందాబాద్', 'కాంగ్రెస్ పార్టీ జిందాబాద్' వంటి నినాదాలు చేశారు. కాగా, సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి) అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఆదివారం ఆగ్రాలో యాత్రలో కలుస్తారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఉత్తర ప్రదేశ్‌లో సీట్ల పంపకంపై కాంగ్రెస్, ఎస్‌పి ఒక ఒప్పందానికి వచ్చిన తరువాత అఖిలేశ్ యాత్రలో పాల్గొనబోతున్నారు. 'రాహుల్ గాంధీ సారథ్యంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర మొరాదాబాద్ నుంచి తిరిగి మొదలైంది. రాహుల్ గాంధీ వెంట పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఉన్నారు. యాత్ర మొరాదాబాద్ మీదుగా సాగుతుండగా వివిధ వర్గాలకు చెందిన ప్రజలు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉభయులూ ఓపెన్ జీపులో కూర్చున్నారు' అని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మనీష్ హింద్వి తెలియజేశారు. యాత్ర ఆదివారం రాజస్థాన్ ధోల్‌పూర్‌లో ఆగుతుంది. రాహుల్ గాంధీ ముందుగా నిర్ణయమైన కార్యక్రమాల్లో పాల్గొనడానికి వీలుగా యాత్రకు సోమవారం (26) నుంచి మార్చి 1 వరకు విరామ దినాలుగా ప్రకటించినట్లు కాంగ్రెస్ తెలిపింది. యాత్ర మళ్లీ మార్చి 2న ధోల్‌పూర్ నుంచి తిరిగి మొదలవుతుంది.

# మిషన్ సౌత్ వర్కౌట్ ఆయ్యేనా.. కమలదళం వ్యూహమేంటి..

హైదరాబాద్: ప్రస్తుతం బీజేపీ నినాదం వై నాట్ 370. ఈ సార్వత్రిక ఎన్నికల్లో గతంలో సాధించిన 303 సీట్ల కంటే అధిక స్థానాలు గెలవాలని టార్గెట్ పెట్టుకున్నారు కమలనాథులు.

ఇన్ని సీట్లు గెలవాలంటే.. ఒక్క నార్త్‌లోనే కాకుండా.. దక్షిణాది రాష్ట్రాల్లో కూడా కమలం వికసించాలి. కానీ.. ఉత్తరాది మొత్తాన్ని ఏకఛత్రాధిపత్యంగా పాలిస్తున్న కాషాయ పార్టీకి.. దక్షిణ భారతం మాత్రం అంతు చిక్కడం లేదు. దక్షిణాది రాష్ట్రాలైన కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో.. బీజేపీ పాగా వేయాలని ఎప్పటి నుంచో వ్యూహాలు రచిస్తున్నారు కమలం నేతలు. కానీ.. ఉత్తరాదిలో వర్కవుట్ అయినట్లుగా.. దక్షిణాదిలో మాత్రంలో ఫలించడం లేదు. అందుకే.. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో.. దక్షిణాదిలో పట్టు బిగించేందుకు.. పక్కా ప్రణాళికతో మిషన్ సౌత్‌ను రెడీ చేశారు.. అంతగా పట్టులేని దక్షిణాది రాష్ట్రాల్లో ప్రచారాన్ని హోరెత్తించాలని భావిస్తోంది.

పార్టీకి పట్టు లేకున్నా సౌత్‌లో వ్యక్తిగతంగా విశేష ప్రజాదరణ కల్గిన ప్రధాని మోదీతో సభలు, సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చేవారం తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో కూడా పర్యటించే అవకాశం ఉంది. వాటిలో కొన్ని అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించే అధికారిక పర్యటనలు కాగా, మరికొన్ని పూర్తిగా పార్టీ ఏర్పాటు చేసే ప్రచార సభలేనని తెలుస్తోంది. ఫిబ్రవరి 27న కేరళ రాజధాని తిరువనంతపురం నుంచి ప్రధాని మోదీ తన పర్యటన ప్రారంభించనున్నారు. అందులో భాగంగా.. విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌ను మోదీ సందర్శించి, పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. అక్కడే ఒక భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కణ్ణుంచి తమిళనాడుకు వెళ్లి ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు అన్నామలై చేపట్టిన యాత్ర ముగింపు సభలో పాల్గొంటారు. మధురైలో ఏర్పాటు చేసిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల డిజిటల్ మొబిలిటీ ఈవెంట్‌లో కూడా పాల్గొంటారు.

ఫిబ్రవరి 28న తూత్తుకూడిలో కొన్ని శంకుస్థాపనలు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేపట్టనున్నారు ప్రధాని మోదీ. తూత్తుకూడి.. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సోదరి కనిమొళి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అలానే.. ఈ నెలాఖరున లేదా వచ్చే నెల మొదటివారంలో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం సందర్శించి అక్కడ కొన్ని అధికారిక కార్యక్రమాలతో పాటు.. పార్టీ ఏర్పాటు చేసే బహిరంగ సభలో పాల్గొనే అవకాశం ఉంది.

## దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సై అంటున్న ఎంఐఎం..

# అసలు ప్లాన్ ఏంటో అసదుద్దీన్ మాటల్లో..

హైదరాబాద్: దేశంలోని అతిపెద్ద న్యూస్ నెట్‌వర్క్ టీవీ9'వాట్ ఇండియా టుడే థింక్స్' వంటి అతిపెద్ద ఈవెంట్‌తో మళ్లీ సిద్ధంగా ఉంది. రాజకీయ, క్రీడా, సినీ, ఆర్థిక, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ఈ వేదికను పంచుకోబోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్‌కు చెందిన లోక్‌సభ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా 'వాట్ ఇండియా టుడే థింక్' మూడో రోజు ఫిబ్రవరి 27న నిర్వహించే 'సత్తా సమ్మేళనం'లో పాల్గొనబోతున్నారు. టీవీ9 ఈ వేదిక ద్వారా ఒవైసీ తన బాణీని వినిపించబోతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాలతోపాటు రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం తన పార్టీ సన్నాహాలను వివరించబోతున్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా టీవీ9 'సత్తా సమ్మేళనం' వేదికపై తీవ్ర చర్చ జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్, అస్సాం, ఢిల్లీ, పంజాబ్ సహా 7 రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొంటుండగా, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరుకానున్నారు. తన సాహసోపేతమైన శైలికి మారుపేరు అయిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దేశంలోని ముస్లిం సమాజ ప్రజల హక్కుల గురించి మాట్లాడుతుంటారు. ఆల్ ఇండియా 'భాయిజాన్' అనే ఈ సెషన్‌లో, అసదుద్దీన్ ఒవైసీ దేశంలో రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం తన పార్టీ సన్నద్ధత గురించి కొంత సమాచారం ఇవ్వనున్నారు. ఇటీవలె తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల్లో ఏఐఎంఐఎం అభ్యర్థులు బరిలో ఉంటారని అసద్ ప్రకటించారు. అలాగే, కేంద్రంలోని గత 10 ఏళ్ల ఎన్డీయే ప్రభుత్వ విధానాలు, కార్యకలాపాలపై ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయవచ్చు. మరికొద్ది రోజుల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో దేశంలో హిందూ-ముస్లింల పేరుతో జరిగే ఎన్నికలకు సంబంధించి ఒవైసీ తన అభిప్రాయాన్ని వెల్లడించవచ్చు.



యూనిఫాం సివిల్ కోడ్ (%ఖజజ%), ఎన్ఆర్‌సీ, సీఏఏకు సంబంధించిన సమస్యలను బీజేపీ నిరంతరం లేవనెత్తుతోంది. టీవీ9 వేదికగా ఒవైసీ ఈ అంశంపై తన అభిప్రాయాలను తెలియజేయాలని భావిస్తున్నారు. ఉత్తరాఖండ్ యూసీసీని అమలు చేసేందుకు ప్రయత్నిస్తుండగా.. అసోంలోని బీజేపీ ప్రభుత్వం కూడా యూసీసీ అమలుపై నోరు పారేసుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో దేశంలో ఎలాంటి వాతావరణం ఏర్పడుతుందో ఈ అంశంపై ఒవైసీ తన అభిప్రాయాన్ని వెల్లడించవచ్చు. టీవీ9 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ప్రస్తుతం భారతదేశం ఏమనుకుంటుందో' అనే కార్యక్రమం మూడో రోజు 'సత్తా సమ్మేళనం'లో రసవత్తర రాజకీయ చర్చ జరగనుంది. విశేషమేమిటంటే 'సత్తా సమ్మేళనం'లో భారతీయ జనతా పార్టీ నేతలు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు వేర్వేరు సమావేశాలకు హాజరుకానున్నారు. జెపీ నడ్డా, మల్లికార్జున్ ఖర్గే ఎన్నికలకు తమ పార్టీ సన్నాహాలు గురించి చెప్పబోతున్నారు. రెండు పార్టీలు ఏ ఎజెండాతో ఎన్నికల్లో పోటీ చేస్తుందో కూడా సూచన ఇవ్వనున్నారు. వీరితో పాటు 7 రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా వేదికపైకి వచ్చి తమ అభిప్రాయాలను తెలియజేయనున్నారు. ఈ 'సత్తా సమ్మేళనం' వేదికపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ హాజరుకానున్నారు. వీరితో పాటు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా టీవీ 9 'సత్తా సమ్మేళనం' వేదికపైకి రానున్నారు. ఈ అద్భుతమైన మూడు రోజుల కార్యక్రమం అమిత్ షా ప్రసంగంతో ముగుస్తుంది.

# ఆలయాల బిల్లుపై బిజెపి దుష్ప్రచారం: సిద్ధరామయ్య



బెంగళూరు: కర్నాటకలో అధికార కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రూ.10 లక్షలకు పైబడి వార్షికాదాయం ఉన్న ఆలయాల నుంచి నిధులను వసూలు చేయాలని ప్రతిపాదిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును కర్నాటక శాసనమండలిలో ప్రతిపక్ష బిజెపి-జెడిఎస్ కూటమి ఓడించించడం పై కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య తీవ్రంగా స్పందించారు. శాసన మండలిలో బిల్లు వీగిపోవడంపై ప్రతిపక్షాలను ముఖ్యంగా బిజెపిని ముఖ్యమంత్రి సిద్దరామయ్య నిందించారు. ఆలయాల నుంచి నిధులను వసూలు చేయడానికి ఉద్దేశించిన బిల్లుపై బిజెపి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తోందని శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఆరోపించారు. కర్నాటక హిందూ రిలీజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ చారిటబుల్ ఎండోమెంట్స్(సవరణ) చట్టం, 2024ను గత వారం రాష్ట్ర శాసనసభ ఆమోదించింది. అయితే శాసన మండలిలో ప్రతిపక్షానికి మెజారిటీ ఉన్నందున ఈ బిల్లు పెద్దల సభలో మూజువాణి ఓటుతో వీగిపోయింది.ఆ బిల్లులో అభ్యంతరం పెట్టాల్సిన అంశాలేవీ లేవని సిద్దరామయ్య అన్నారు. కావాలనే బిల్లును ఓడించారని ఆయన విమర్శించారు. సంపన్న హిందూ ఆలయాల నుంచి కొంత ధనాన్ని తీసుకుని తక్కువ ఆదాయం ఉన్న ఆలయాలకు ఇవ్వడమే ఈ బిల్లు ఉద్దేశమని ఆయన చెప్పారు. ఈ నిధులను మరే ఇతర అవసరాలకు ఉపయోగించే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. హిందువుల డబ్బును లూటీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తోందన్న బిజెపి నాయకుల ఆరోపణను విలేకరులు ప్రస్తావించగా లూటీ చేసినందుకే వారిని రాష్ట్ర ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారని ఆయన విమర్శించారు. కాగా.. రూ. 10 లక్షలకు పైబడి రూ 1 కోటి లోపల వార్షికాదాయం ఉన్న ఆలయాల నుంచి 5 శాతం, రూ.1 కోటికి పైబడి వార్షికాదాయం ఉన్న ఆలయాల నుంచి 10 శాతం చొప్పున నిధులు వసూలు చేయాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఈ నిధులను రాజ్య ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో నడిచే కామన్ పూల్ ఫండ్‌లో జమచేసి ఆ నిధులను అర్చకుల సంక్షేమానికి, సి క్యాటగిరి ఉద్యోగుల జీతభత్యాలకు ఉపయోఇంచాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది.

# బిజెపి నాయకులు విజయ సంకల్ప యాత్ర ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు

హైదరాబాద్ : బిజెపి నాయకులు అసలు విజయ సంకల్ప యాత్ర ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదని బిఆర్ఎస్ నాయకులు రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. అసలు మీ యాత్రలో తమ పార్టీని తిట్టడం తప్ప రాష్ట్రానికి ఏం తెస్తారు..? ఏం చేశారో ఒక్క రోజైనా చెబుతున్నారా..? అని బిజెపి నేతలను ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బ్రహ్మాండంగా సాయం చేసి ఉంటే.. సాధారణ ప్రచారంతోనే ఓట్లు రావాలని కదా..? అని ప్రశ్నించారు. ఖాళీగా ఉంటే రోజూ తన్నుకు చస్తున్నారనే.. ఇలా ఏదో ఒక పనిలో పెడితే కొద్దిగా నయమని యాత్రలు చేయమని అధిష్ఠానం సూచించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో శనివారం రావుల శ్రీధర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో బిఆర్ఎస్ పనైపోయిందంటూ బిజెపి నాయకులు చేస్తున్న వ్యాఖ్యలపై మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు రిలవెన్స్ లేదని.. ఒక్క సీటు కూడా గెలవదని వారం రోజులుగా బిజెపి నాయకులు పదే పదే అంటున్నారని ఆయన సీరియస్ అయ్యారు. తాము బలహీనం అయ్యామని అనుకుంటే.. రోజు తమపై ఆరోపణలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఒక్క అసెంబ్లీ సెగ్మెంట్‌లో బిజెపి గెలవలేదని.. నగరంలో రాజాసింగ్ మినహా ఒక్క సీటు కూడా గెలవలేకపోయారని పేర్కొన్నారు. అయినప్పటికీ బిఆర్ఎస్ రిలవెంట్ కాదని కిషన్‌రెడ్డి అనడం విచిత్రంగా ఉందని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ బలహీనమైందని బండి సంజయ్ అంటున్నారని, బిఆర్ఎస్ బలహీనమైతే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌పై ఎలా ఓడిపోయావని బండి సంజయ్‌ను నిలదీశారు. అసెంబ్లీ ఎన్నికల్లో నగరంలో సింగిల్ సీటు సాధించని బిజెపి నాయకులు తమను విమర్శించడమేంటని మండిపడ్డారు. రెండు జాతీయ పార్టీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని అన్నారు. రాష్ట్రానికి న్యాయం జరగాలని పోరాడేది బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు మాత్రమే అని స్పష్టం చేశారు.



**బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు మధ్యనే పోటీ**

తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగితే బిజెపి నేతలు నరేంద్ర మోడీని ప్రశ్నించగలుగుతారా? అని రావుల ప్రశ్నించారు. ఐటీఐఆర్, కోచ్ ఫ్యాక్టరీ, నిమ్స్, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, విభజన హామీలు ఏవీ సాధించలేదని.. రాష్ట్ర బిజెపి నేతల వల్ల రాష్ట్రానికి ఏం ప్రయోజనం జరిగిందో చెప్పి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. పేరులో విజయ సంకల్పం ఉంటే సరిపోదని.. దాంట్లో ప్రజా ప్రయోజనం ఉండాలని పేర్కొన్నారు. ఈ సారి ఎన్నికల్లో గెలిస్తే ఏం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాంతీయ పార్టీల రిలవెన్స్ లేదని చెప్పే బిజెపి నాయకులు ప్రాంతీయ పార్టీలతో పొత్తులెందుకు పెట్టుకుంటున్నారని ప్రశ్నించారు. ఈసారి ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు మధ్యనే పోటీ అని, బిజెపికి గతంలో వచ్చిన నాలుగు సీట్లు మళ్లీ వస్తే గొప్ప అని పేర్కొన్నారు.

# అది అవినీతి కూటమి : బిజెపి



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల కోసం ఆప్, కాంగ్రెస్ మధ్య కుదిరిన పొత్తును అవినీతి కూటమిగా బిజెపి శనివారం అభివర్ణించింది. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని అధికార కూటమిని ఢీకొనే సత్తా ఈ రెండు పార్టీలకు ఏ రకంగాను లేవని కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి, ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ విలేకరుల సమావేశంలో వ్యాఖ్యానించారు. ఈ రెండు పార్టలు పొత్తు కుదుర్చుకున్న ఢిల్లీ, గుజరాత్, హర్యానా, చండీగఢ్, గోవాలో బిజెపికి గత లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతానికి పైగా ఓట్లు వచ్చాయని లేఖి తెలిపారు. ప్రజా సేవకే అంకితమైన వారికి ఈ అవినీతి కూటమి ఏ రకంగాను పోటీ కాదని ఆమె చెప్పారు. గతంలో కాంగ్రెస్ నాయకులపై ఆప్ నాయకులు అవినీతి ఆరోపణలు గుప్పించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలతో తన అనుబంధాన్ని కోల్పోయారని సచ్‌దేవ వ్యాఖ్యానించారు. గతంలో కాంగ్రెస్ సారథ్యంలోని యుపిఎ ప్రభుత్వంలో పనిచేసిన చాలా మంది మంత్రులను అవినీతిపరులుగా వర్ణించిన కేజ్రీవాల్ దివంగత రాజీవ్ గాంధీకి ప్రకటించిన భారతరత్నను కూడా ఉపసంహరించాలని డిమాండు చేశారని లేఖి గుర్తు చేశారు. తమ కాళ్లపై తాము నిలుచునే బలం లేని ఈ రెండు పార్టీలురస్పరం మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నాయని, ఇది జరిగే పని కాదని ఆమె చెప్పారు.

# ఇడి సమన్లను సవాలు చేస్తూ తమిళనాడు వ్యాజ్యం

న్యూఢిల్లీ : మనీల్యాండరింగ్ కేసులో ఇడి దర్యాప్తుకు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం మద్రాస్ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేయడంపై సుప్రీం కోర్టు ప్రశ్నించింది. అక్రమంగా ఇసుక మైనింగ్ కేసులో దర్యాప్తు కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) వెల్లూరు, తిరుచిరాపల్లి, కరూర్, తంజావూరు, అరియలూరు జిల్లా కలెక్టర్లకు సమన్లు జారీ చేసింది. ఈ సమన్లపై స్టే విధించేలా అధికారులతోపాటు రాష్ట్ర ప్రభుత్వం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ స్టే ఉత్తర్వులపై ఈడీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున సుప్రీం కోర్టు విచారణకు హాజరైన న్యాయవాదిని సుప్రీం ప్రశ్నించింది. ఏ చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ పిటిషన్‌ను దాఖలు చేసిందని ప్రశ్నించింది. అధికారులు ఈడీకి సహకరించాలని సుప్రీం కోర్టు ధర్మాసనం సూచించింది. ఈడీ అక్రమ దర్యాప్తు నుంచి అధికారులను రక్షించుకోడానికి తమిళనాడు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, అమిత్ ఆనంద్ తివారీ వివరించారు. జిల్లా యంత్రాంగం నుంచి సేకరించిన ఏ సమాచారంతో తదుపరి విచారణ ఎలా సాగించవచ్చునో అన్న ధోరణిలో ఈడీ సాహసం చేస్తోందని సమన్లపై స్టే విధిస్తూ మద్రాస్ హైకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈడీ తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్‌విరాజు జిల్లా కలెక్టర్లు నిందితులుగా పరిగణన లోకి రారని, సాక్షులుగా మాత్రమే ఉంటారని వివరించారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com